**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

A.P VISION TV

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | బుధవారం 16-04-2025 | సంపుటి : 11 | సంచిక : 87 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# ఎస్సీ వర్గీకరణ ముసాయిదాకు కేబినేట్ ఆమోదం

**రూ.617 కోట్లతో అసెంబ్లీ నిర్మాణం**

**రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణం**

**నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్‌కు అప్పగింత**

**విశాఖలో ఐటి విస్తరణకు పెద్దపీట**

**టిసిఎస్‌కు 21.66 ఎకరాల కేటాయింపు**

**30 మెగావాట్ల సామర్థ్యంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం**

**ఎపి కేబినేట్ కీలక నిర్ణయాలు**



అమరావతి,ఏప్రిల్15: ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఏపీ కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్‌కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.617 కోట్లతో అసెంబ్లీ, రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్‌కు అప్పగించాలని నిర్ణయించింది. స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థల ఏర్పాటును ఆమోదించింది. పట్టణ ప్రాంతాల్లో వరద నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. విశాఖలోని ఐటీ-హిల్ -3 పైన టీసీఎస్‌కి 21.66 ఎకరాలు, ఉరుస క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కి 3.5 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఉరుస క్లస్టర్‌కు కాపులుప్పాడలో 56 ఎకరాల భూమిని కేటాయింపునకు అంగీకరించింది. బలిమెల, జోలాపుట్ రిజర్వాయర్ల వద్ద చేపట్టాల్సిన హైడల్ ప్రాజెక్టులకు సంబంధించిన నిర్మాణాలపై ఒడిశా పవర్ కన్సార్టియమ్‌కు కూడా రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 30 మెగావాట్ల సామర్థ్యంతో 2 హైడల్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం జలవనరుల శాఖ చేసిన ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదం ఇచ్చింది. వివిధ ప్రాంతాల్లో పవన విద్యుత్, సౌర విద్యుత్ ఎ÷-లాట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం ఇచ్చింది. సచివాలయంలో జరిగిన భేటీలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను మంత్రిమండలి చర్చించి ఆమోదించింది. ఎస్సీ వర్గీకరణ , సీఆర్డీఏ, అసెంబ్లీ, హైకోర్టు నూతన భవనాలు వంటి 24 ప్రధాన అంశాలే అజెండాగా క్యాబినెట్ చర్చలు జరిపింది. ఈ సందర్భంగా పలు అంశాలకు సంబంధించి మంత్రిమండలి ఆమోదం తెలిపింది.జాతీయ ఎస్సీ కమిషన్ నుంచి వచ్చిన ఎస్సీ వర్గీకరణ నివేదికపై మంత్రివర్గంలో పూర్తిస్థాయి చర్చ జరిగింది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌ను చంద్రబాబు సర్కార్ నియమించిన సంగతి తెలిసిందే. ఆయన ఇచ్చిన నివేదికను ఏపీ శాసనసభలో ఆమోదించి జాతీయ ఎస్సీ కమిషన్‌కు పంపించారు. దాన్ని పరిశీలించిన జాతీయ ఎస్సీ కమిషన్ తిరిగి ఏపీ ప్రభుత్వానికి నివేదించింది. దీనిపై చర్చించిన మంత్రులు ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ జారీ చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అలాగే సీఆర్డీఏ 46వ అథారిటీ- నిర్ణయాలకు సైతం మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మరోవైపు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, హైకోర్టు శాశ్వత భవనాల టెండర్ల అంశాలపైనా మంత్రులు పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదం తెలిపారు. ఎల్ వన్‌గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు క్యాబినెట్ అంగీకరించింది. అలాగే రూ.30,667 కోట్ల పెట్టుబడులతో 16 సంస్థల ఏర్పాటుకు ఇటీవల పెట్టుబడుల ప్రోత్సాహక మండలి5వ సమావేశంలో నిర్ణయించారు. వీటి ద్వారా 32,133 మందికి ఉద్యోగాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. కాగా, ఈ పనులకు కూడా ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. మంత్రివర్గ నిర్ణయాలను నిమ్మల రామానాయుడు మీడియాకు వివరించారు. త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామన్నారు. వచ్చే విద్యా సంవత్సరంలోగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 26న మత్స్యకార భరోసా సాయం కింద లబ్ధిదారులకు రూ.20వేలు పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రంలో టీసీఎస్ విస్తరణకు భూమి కేటాయించాలని నిర్ణయించాం.

# తెలంగాణలో మరో మూడురోజులు వానలే..

**హైదరాబాద్ సహా పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ**

హైదరాబాద్: తెలంగాణలో రాబోయే మూడురోజులు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. దక్షిణ మధ్యప్రదేశ్ మధ్య నుంచి ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశాల మీదుగా దక్షిణ గ్యాంజెటెక్ పశ్చిమ బెంగాల్ వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని. సగటున సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ ఎత్తు వరకు విస్తరించి ఉందని పేర్కొంది. అలాగే, దక్షిణ మధ్యప్రదేశ్‌లో ఉన్న ఉపరితల ఆవర్తం విదర్భ, మరాఠ్వాడ, ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక, దక్షిణ ఇంటీరియర్ కర్నాటక వరకు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉందని.. దిగువ ట్రోపో ఆవరణంలో ఆంధ్రప్రదేశ్, యానంలో ఈశాన్య, ఆగ్నేయ గాలులు వీస్తున్నాయని తెలిపింది. నైరుతి బంగాళాఖాతాన్ని ఆనుకొని తమిళనాడు మీదుగా ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఏర్పడిందని చెప్పింది.ఈ క్రమంలో రాష్ట్రంలో మూడునాలుగు రోజులు వానలు కొనసాగే అవకాశం ఉందని చెప్పింది. మంగళవారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. బుధవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని చెప్పింది. 17న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాలు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

# దేశ ప్రజలకు కేంద్రం గుడ్‌న్యూస్



న్యూఢిల్లీ: దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఆస్పత్రుల్లో మెడిక్లెయిమ్ ప్రక్రియ వేగవంతం చేయడంపై చర్యలు చేపట్టింది. ఆరోగ్య బీమా క్లెయిమ్ ఆథరైజేషన్‌ను 1 గంటలో.. తుది సెటిల్మెంట్‌ను 3 రోజుల్లో పూర్తి చేయడం తప్పనిసరి చేయాలని కేంద్రం భావిస్తోంది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాలతో బీమా క్లెయిమ్, అప్లికేషన్ ఫారమ్‌లను సులభంగా అర్థం అయ్యేలా రూపొందించనుంది. ప్రతి భారత పౌరుడికి 2047 నాటికి ఆరోగ్య బీమా కల్పించాలనే లక్ష్యంతో కేంద్రం చర్యలు తీసుకుంటోంది. మెడిక్లెయిమ్ ప్రాసెసింగ్‌ను డిజిటల్‌గా ప్రమాణీకరించేందుకు నేషనల్ హెల్త్ క్లెయిమ్స్ ఎక్స్ఛేంజ్ ప్లాట్‌ఫామ్‌ను అభివృద్ధి చెయ్యాలని నిర్ణయించింది.2024 జులై నాటికి 34 బీమా సంస్థలు.. 300 ఆసుపత్రులు నేషనల్ హెల్త్ క్లెయిమ్స్ ఎక్స్ఛేంజ్‌లో చేరాయి. మొత్తం 2 లక్షల ఆసుపత్రులను నేషనల్ హెల్త్ క్లెయిమ్స్ ఎక్స్ఛేంజ్‌లో భాగం చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. క్లెయిమ్ ప్రాసెసింగ్ వేగవంతం అయితే ప్రజల్లో ఆరోగ్య బీమాపై నమ్మకం పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. కొన్ని సందర్భాల్లో బీమా కంపెనీలు క్లెయిమ్‌లను పూర్తిగా తిరస్కరిస్తున్నాయి. దీనిపై నియంత్రణ అవసరం అని కేంద్రం భావిస్తోంది. ఇక, క్లెయిమ్ తిరస్కరణలను తగ్గించేందుకు బీమా నియంత్రణ సంస్థ 2024లో కొత్త నియమాలు విడుదల చేసింది.

# ఏపిలో ప్రత్యేక ఉపాధ్యాయపోస్టుల భర్తీ

**2,260 ప్రత్యేక టీచర్ పోస్టులకు ఉత్తర్వులు**



అమరావతి,ఏప్రిల్15: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో 2,260 ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల పోస్టులను సృష్టిస్తూ, ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం, ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి దోహదపడనుంది. ఈ ఉత్తర్వుల ప్రకారం, 1136 ఎస్జీటీ- (స్పెషల్ గ్రేడ్ టీ-చర్) పోస్టులు ప్రాథమిక స్థాయిలో భర్తీ చేస్తారు. అలాగే, 1124 మంది స్కూల్ అసిస్టెంట్ల పోస్టులను సెకండరీ స్థాయిలో నియమించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రత్యేక ఉపాధ్యాయులు ఆటిజం, మానసిక వైకల్యం వంటి ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు విద్యను బోధించడానికి ప్రత్యేకంగా శిక్షణ ఇస్తారు. డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ- ద్వారా ప్రత్యేక విద్యా ఉపాధ్యాయుల నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల చేయబడనుంది. ఈ పక్రియ ద్వారా, విద్యార్థుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని, అర్హత కలిగిన అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఈ నియామక పక్రియలో అభ్యర్థుల విద్యా అర్హతలు, అనుభవం, ప్రత్యేక అవసరాలపై అవగాహన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు.

# నిబంధనలను ఉల్లంఘించే మిల్లర్లను ఉపేక్షించం

**ధాన్యం సకాలంలో మద్దతు ధరలకు కొనాల్సిందే**

**ధాన్యం కొన్న 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు**

**పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**



విజయవాడ,ఏప్రిల్15: రైతుకు కష్టం.. నష్టం కలిగితే సహించేది లేదని.. నిబంధనలు ఉల్లంఘించే మిల్లులను డీ ట్యాగ్ చేస్తామని.. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే ఇతర జిల్లాల మిల్లర్ల ద్వారా సేకరిస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. వివిధ మార్కెట్‌యార్డులోని కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ధాన్యపు రాశుల్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్‌లో కనీవిని రీతిలో దాదాపు 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ. 8,300 కోట్లతో ఆరు లక్షల మంది రైతుల నుంచి కొనుగోలు చేయడం జరిగిందని.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రణాళికాయుతంగా వ్యవహరించి ధాన్యం సేకరణ చేసినట్లు తెలిపారు. 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో జమయిందన్నారు. చిన్నచిన్న లోటుపాట్లు- ఉన్నా సరిదిద్దుకొని ముందడుగు వేయడం జరిగిందని, గౌరవ ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మార్చి 31న ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే రబీ సీజన్‌కు సంబంధించి మొట్టమొదట నెల్లూరు జిల్లాపై దృష్టిసారించినట్లు తెలిపారు. గత రెండేళ్ల కాలంలో ఆ జిల్లా నుంచి ఒక్క బస్తా కూడా కొనుగోలు చేయలేదన్నారు. అక్కడి రైతులు, స్థానిక ప్రజాప్రతినిధుల కోరిక మేరకు తొలిసారిగా 1,30,000 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని.. ఖరీఫ్ నుంచి రబీకి వచ్చినందున ఇంకా కొనుగోళ్లు జరుగుతున్నాయని వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర మేరకు మిల్లర్లు ధాన్యం సేకరించడం లేదని, అదేవిధంగా తరుగు పేరిట అధిక కోతలు విధిస్తున్నట్లు కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, పరిస్థితిని స్వయంగా తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లపై చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని, ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం రైస్ మిల్లర్లకు అండగా 400 కోట్ల బకాయిలను కూడా రైతులు ఇబ్బందిపడేలా మిల్లర్లు వ్యవహరించొద్దన్నారు. ఎన్‌టీ-ఆర్, కృష్ణా జిల్లాల్లో లక్ష మెట్రిక్ టన్నులు అయినా రెండులక్షల మెట్రిక్ టన్నులు అయినా సేకరిస్తామని, రైతులు ఆందోళనతో తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ఆర్ఎస్‌కే ద్వారా తమ ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవచ్చని.. ట్రక్ షీట్ ఆధారంగా 24 గంటల్లోపే ధాన్యం సొమ్ము రైతుల ఖాతాల్లో పడుతుందని మంత్రివర్యులు భరోసా కల్పించారు.

# వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లకు మమత ప్రేరేపణ

కొచ్చి : వక్ఫ్ చట్టంపై నిరసనలు వ్యక్తం చేయాలని ప్రజలను కోరుతూ చేసిన వ్యాఖ్యల ద్వారా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ 'హింసాకాండను ప్రేరేపించార'ని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం ఆరోపించారు. కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కొచ్చిలో విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, పార్లమెంట్ ఆమోదించిన సవరించిన వక్ఫ్ చట్టాన్ని తాను అమలు చేయబోనని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు.



'ఎలా? దానిని తాను అమలు చేయబోనని ఆమె ఎలా అంటారు? ఆమె ఒక రాజ్యాంగ పదవిని నిర్వహిస్తున్నారు, ఆ చట్టాన్ని ఒక రాజ్యాంగ సంస్థ ఆమోదించింది, రాజ్యాంగబద్ధమైన అంశాన్ని తాను అనుసరించబోనని ఆమె ఎలా అంటారు' అని ఆయన నిలదీశారు.వక్ఫ్ చట్టం పశ్చిమ బెంగాల్‌లో అమలు కాబోదన్న మమతా బెనర్జీ ప్రకటనకు సంబంధించిన ప్రశ్నలకు రిజిజు అలా స్పందించారు. ఆ రాష్ట్రంలో వక్ఫ్ చట్టానికి సంబంధించిన దౌర్జన్య ఘటనల గురించిన ప్రశ్నలకు సమాధానంగా రిజిజు అందుకు మమతదే బాధ్యత అని నిందించారు. 'నిరసనలు వ్యక్తం చేయవలసిందిగా ప్రజలను కోరడం, పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్ని తాను అమలు చేయబోనని చెప్పడం ద్వారా సిఎం దౌర్జకాండకు ప్రేరేపించినట్లు కనిపిస్తోంది' అని రిజిజు ఆరోపించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి సంబంధించి తాజాగా దౌర్జన్య సంఘటనలు సోమవారం పశ్చిమ బెంగాల్ 24 పరగణాల జిల్లా భంగర్ ప్రాంతాన్ని కుదిపివేశాయి. ఇంతకుముందు ఆ రాష్ట్రంలోని ముర్షిదాబాద్ జిల్లాలో ఆ చట్టానికి సంబంధించి దౌర్జన్య సంఘటనలు చోటు చేసుకున్నాయి.

# సంపాదకీయం

బుధవారం 16-04-2025

## లక్ష్మణరేఖ దాటేస్తున్నారా...

దేశానికి రాష్ట్రపతి ఎంత కీలకమో రాష్ట్రాలకు గవర్నర్ పదవి అంతే కీలకం. వీళ్లద్దరూ భారత రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వాలు నడుస్తున్నాయో లేదో చూడాలి తప్ప రాజకీయ పార్టీల్లా పాలిటిక్స్ చేస్తే పనిచేయదని క్లారిటీ ఇచ్చింది. గవర్నర్ల విచక్షణాధికారానికి కత్తెర వేసింది. రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్న గవర్నర్ల వల్ల అత్యున్నతమైన ఆ ఉన్నత వ్యవస్థకు ఇలాంటి నిబంధనలు విధించాల్సి వచ్చింది. అయితే, ఇకపై ఇలాంటి పరిస్థితిలో మార్పు వస్తుందని అంతా ఆశీస్తున్నారు. గవర్నర్ల నియామకంలో మార్పులు వచ్చినా రాకపోయినా.. ఇప్పుడు, సుప్రీం తీర్పుతో.. గవర్నర్లు దారిలోకి వస్తారనడంలో సందేహం లేదు. ఇక, ఎలాగూ కేంద్రంలో ఉన్న అధికార పార్టీకి కూడా దాదాపు హెచ్చరికలు వెళ్లినట్లే భావించాలి గనుక.. సుప్రీం కోర్టుకు వ్యతిరేకంగా, రాజ్యాంగానికి విరుద్ధంగా నడుచుకునే సాహసం అయితే చేయరనే అభిప్రాయాలు ఉన్నాయి. ఇండియాలో పాలిటిక్స్ ఎంత పీక్స్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అయితే, పాలనలో మాత్రం స్వార్థపూరిత రాజకీయాలు ఉండకూడదనే ఉద్దేశంతోనే రాజ్‌భవన్‌కు కూడా రాజ్యాంగం అధికారాలు ఇచ్చింది భారత రాజ్యాంగం. ఒకవేళ, ప్రజా ప్రతినిధులు రాజకీయాలు చేస్తున్నా.. రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలకు సక్రమమైన సలహాలు ఇవ్వడానికి రాజ్‌భవన్‌లో ఉండే రాష్ట్రపతికి, గవర్నర్లకు విచక్షణాధికారాలు కూడా కట్టబెట్టింది. అయితే, ఇక్కడ కూడా పొలిటికల్ వ్యవహారాలకే పెద్దపీట వేస్తున్న పరిస్థితి. "నా ప్రభుత్వం ఫలానా పని చేసిందని గర్వగా చెబుతున్నాను" అనాల్సిన గవర్నర్లు ఆ ప్రభుత్వాలతోనే ఫైట్ చేస్తున్నారు. వివాదాస్పద బిల్లులైతే ఓకే గానీ.. పాలనా పరమైన కీలక బిల్లుల్ని కూడా పక్కనపెట్టేస్తోంది రాజ్‌భవన్. కొన్ని సందర్భాల్లో పాలనకు కూడా అడ్డొస్తున్నారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లుల్ని రాజ్‌భవన్‌లోనే తొక్కి పెట్టి, కక్ష్యపూరింతంగా వ్యవహరిస్తున్నారు. గవర్నర్‌లను రాజకీయంగా ఉపయోగించుకునే దుస్థితి ఇప్పటిది కాకపోయినప్పటికీ? ఇటీవల కాలంలో ఇది మరింత దిగజారింది. అందుకే, సుప్రీం కోర్టు ఫైనల్ రూల్ ఇచ్చేసింది. ఇకపై బిల్లులను ఇష్టం వచ్చినట్లు ఆపేస్తామంటే కదరదనీ.. గవర్నర్ల విచక్షణాధికారానికి సుప్రీం కోర్టు కత్తెర వేసింది. ప్రజాస్వామ్యాన్ని దాటి గవర్నర్లకైనా? రాష్ట్రపతికైనా సూపర్ అధికారాలు లేవంటూ కుండబద్దలు కొట్టింది. దశాబ్ధంగా దేశంలోని పలు రాష్ట్రాల గవర్నర్ల తీరుపై సుప్రీం కోర్టుకు ఫిర్యాదులు వెళ్తున్నాయి. అసెంబ్లీలో ఆమోదించి, రాజ్‌భవన్‌కు పంపుతున్న బిల్లులను సంవత్సరాల తరబడి ఆపేస్తున్నారంటూ ఆందోళనలు వచ్చాయి. దేశ రాజధాని ఢిల్లీ నుండి కేరళ, తమిళనాడు, తెలంగాణా, పశ్చిమ బెంగాల్, పంజాబ్, జార్ఖండ్ వరకు తమ గవర్నర్లపై ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోపణలు గుప్పించాయి. కొందరైతే ఇంకాస్త ముందుకెళ్లి గవర్నర్‌ను తొలగించమని వినతులు కూడా పెట్టారు. ఆయా రాష్ట్రాలు..'తమ గవర్నర్లు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీల కొమ్ముకాస్తున్నారని' చెబితే? 'గవర్నర్ ఎందులోనైనా కలుగచేసుకుంటారు' అనే స్థాయిలో గవర్నర్లు మాట్లాడారు. అయితే, ఈ పరిస్థితి నాన్ బిజెపి ప్రభుత్వం ఉన్న దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ కనిపించింది. కొన్ని రాష్ట్రాల్లో అయితే ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం కంటే కేంద్రం నామినేట్ చేసిన గవర్నర్‌దే రూలింగ్ అనే లెవల్‌కు వెళ్లింది. దేశంలోని మాజీ న్యాయమూర్తులు కూడా ఈ ధోరణిని రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. వామపక్ష పార్టీలైతే? గవర్నర్ పదవిని "అసంబద్ధం"గా పేర్కొంటూ రద్దు చేయాలని కూడా డిమాండ్ చేశాయి. ఇక, ఈ యుద్ధానికి ఇప్పుడు ముగింపు వచ్చింది. ఇటీవల, తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి తీరుపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీమ్ కోర్టుకు వెళ్లగా.. అత్యున్నత న్యాయస్థానం సంచలన తీర్పు ఇచ్చింది. ఏప్రిల్ 11న ఈ తీర్పు కాపీని బహిరంగపరిచింది కోర్టు. తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి వర్సెస్ తమిళనాడు ప్రభుత్వం కేసులో దేశ అత్యున్నత న్యాయస్థానం ఈ సంచలన తీర్పు ఇచ్చింది. రాష్ట్ర శాసనసభ పంపించిన బిల్లులను ఆమోదించకుండా పక్కన పెట్టే అధికారం గవర్నర్‌కు లేదని తేల్చి చెప్పింది. అలాంటి వీటో అధికారాలు గవర్నర్‌కు ఉండబోవని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్ మహాదేవన్‌తో కూడిన ఇద్దరు సభ్యుల ధర్మాసనం ఈ మేరకు కీలక తీర్పును వెలువరించింది. తమిళనాడు అసెంబ్లీ తీర్మానించి రాజ్‌భవన్‌కు పంపించిన 10 బిల్లులకు సంబంధించి 2020 నుండీ గవర్నర్ ఆర్‌ఎన్ రవి ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఉండటం చట్టవిరుద్ధమని ప్రకటించింది. సాధారణంగా రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను గవర్నర్ తన అంగీకారాన్ని తెలియజేయాల్సి ఉంటుంది. రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఆ బిల్లులు ఉంటేనే గానీ వాటిని పునఃపరిశీలనకు పంపించే అవకాశం దాదాపుగా ఉండదు. అయితే, తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన అనేక బిల్లులను గవర్నర్ రవి ఆవోదించకుండా ఉద్దేశపూరకంగా అడ్డుకుంటున్నారనేది ప్రభుత్వం వాదన. దీన్ని తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాలు చేయగా? రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం, గవర్నర్ తన విధులను నిర్వర్తించడానికి స్పష్టంగా కాలపరిమితి లేదని, ఎలాంటి సమయ పరిమితులు లేనప్పటికీ, తనకు అందిన బిల్లులను ఆమోదించకపోవడం, దీనివల్ల రాష్ట్రంలో అంగీకరించినట్టయిందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ చర్యలు తీసుకోవడానికి గడువును నిర్ధేశిస్తూ.. కోర్టు ఆదేశాలు జారీ చేయడం ఇదే ప్రథమం. 'బిల్లులపై ఎలాంటి చర్యలూ తీసుకోకుండా ఆలస్యం చేయడం ద్వారా రాష్ట్రంలో శాసన నిర్మాణ వ్యవస్థకు గవర్నర్ అవరోధం కలిగించవచ్చన్న అర్థం వచ్చేలా రాజ్యాంగంలోని 200వ అధికరణాన్ని చదువుకోకూడదు'

# చార్జీల పేరుతో కోతలు

వరంగల్, ఏప్రిల్ 15, అధిక ధర ఆశ చూపి రైతులను తమ వద్ద వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించేలా రప్పించి.. తర్వాత చార్జీల పేరుతో కోతలు పెడుతూ రైతులకు కుచ్చుటోపి పెడుతున్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ పరిధిలో వ్యాపారులు కొందరు మార్కెట్లో వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయకుండా మార్కెట్ బయట వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లకు తెర లేపారు. మార్కెట్లో వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులకు కిందటి రోజు లభించిన ధరలకు క్వింటాలుకు 100 నుండి 200 రూపాయలు అధికంగా చెల్లిస్తామని మార్కెట్ కు వ్యవసాయ ఉత్పత్తులు తీసుకువచ్చే వాహనాలను మార్గమధ్యలోనే అడ్డుకొని తమ ట్రేడింగ్ కంపెనీలు, మిల్లులకు తీసుకెళ్తున్నారు. అధిక ధర ఆశతో వారికి సరుకులను విక్రయించడానికి మొగ్గు చూపిందే తడువు వెంటనే సదరు వాహనాన్ని వే బ్రిడ్జి కాంటా పై తూకం వేయించి తీసుకురావాలని చెబుతున్నారు. వే బ్రిడ్జి తూకం చార్జీ 50 రూపాయలు రైతే చెల్లించి తూకం వేయించి సదరు వ్యాపారికి చెందిన మిల్లు, ట్రేడింగ్ కంపెనీ వద్దకు వాహనాన్ని తీసుకు వెళ్ళగానే అక్కడ నేరుగా లిఫ్ట్ చేయిస్తున్నారు. వే బ్రిడ్జి లో నిర్దేశించిన వే మెంట్ ప్రకారం ప్రకారం ముందుగా నిర్ణయించిన ధరతో లెక్క చూసి రైతుకు డబ్బులు చెల్లించకుండా 30 కిలోలు తరుగు కింద మినహాయించుకుని, ఆ తరువాత బస్తాలకు లెక్క గట్టి ఒక్కో బస్తాకు దడువాయి, హమాలీ, కూలీ పేరుతో 16 నుంచి 25 రూపాయల వరకు చార్జీల పేరుతో కోత పెట్టి డబ్బులు చెల్లిస్తున్నారు. ఎక్కడ కూడా కార్మికుల ప్రమేయం లేకుండానే రైతే నేరుగా తాను పండించిన పంటను ట్రాక్టర్ లేదంటే ఇతర వాహనాల్లో తీసుకువచ్చి వే బ్రిడ్జి కాంట వేయించి ట్రేడర్ వద్దకు తీసుకువచ్చి దిగుమతి చేస్తుండగా చార్జీల పేరుతో మినహాయింపులు చేసుకోవడం విశేషం. దీనికి తోడు నగదు చెల్లింపులు చేస్తున్నామని విక్రయించిన వ్యవసాయ ఉత్పత్తుల విలువలో ఒక శాతం నగదు మినహాయించుకుంటున్నారు. అటు చేయని పనికి చార్జీలు, తరుగు పేరుతో 30 కిలోలు, నగదు చెల్లింపు పేరుతో ఒక శాతం కోత పెడుతుండడంతో ముందు చెప్పిన అధిక ధర.. అన్నదాతకు.. అల్లికి అల్లి.. సున్నకు సున్న.. అన్న చందంగా మారుతోంది. గ్రామాల నుండి కేసముద్రం మార్కెట్ కు వ్యవసాయ ఉత్పత్తులు తీసుకువచ్చే వాహనాల డ్రైవర్లకు కొందరు ట్రేడర్లు మామూళ్ళు ఇస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. నేరుగా తమ వద్దకే వ్యవసాయ ఉత్పత్తులను తీసుకువచ్చి రైతుకు నచ్చజెప్పి తమకు విక్రయించేలా సహకరించిన డ్రైవర్లకు 150 నుండి 200 రూపాయలు చెల్లిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. మామూళ్లకు ఆశపడ్డ డ్రైవర్లు కొందరు నేరుగా సదరు ట్రేడింగ్ కంపెనీ వద్దకే వ్యవసాయ ఉత్పత్తులను తీసుకువెళ్లి ఇక్కడైతే మంచి ధర లభిస్తుంది వెంటనే డబ్బులు ఇస్తారని రైతులకు నచ్చజెప్పి సరుకులను డంపు చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. గత రెండు సంవత్సరాలుగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లు తగ్గిస్తున్న వ్యాపారులు, నేరుగా కొనుగోలు చేసిన వ్యవసాయ ఉత్పత్తులకు 'రాస్తామాల్' పేరుతో మార్కెట్ కు చెల్లించాల్సిన పన్ను చెల్లింపులు చేస్తున్నారు. 2023 - 24 సంవత్సరంలో 'రాస్తా మాల్' ద్వారా మార్కెట్ ఆదాయం 95 లక్షల రూపాయలు రాగా, 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో కోటి 17 లక్షలకు పెరగడం, అదే సమయంలో కేసముద్రం మార్కెట్ 'గంజ్' ఆదాయం గత ఏడాది రెండు కోట్ల 88 లక్షలు రాగా, ఈ ఆర్థిక సంవత్సరంలో రెండు కోట్ల 42 లక్షలకు పడిపోవడం మార్కెట్ బయట పెరిగిన కొనుగోళ్ల తీరుకు సాక్ష్యంగా నిలుస్తోంది. ప్రచారం మినహా చర్యలు లేవుమార్కెట్ బయట వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేయకుండా నిలువరించాల్సిన మార్కెట్ కమిటీ, అధికారులు ఇటీవల దిద్దుబాటు చర్యలు చేపట్టామని ప్రకటించినప్పటికీ కేవలం కంటి తుడుపుగా ఆటోల ద్వారా గ్రామాల్లో మార్కెట్లోనే సరుకులు విక్రయించాలని ప్రచారం చేయడం మినహా మార్కెట్ బయట కొనుగోలు నిలువరించడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. కేసముద్రం వ్యవసాయ మార్కెట్ జాతీయ ఎలక్ట్రానిక్ మార్కెటింగ్ విధానం ఈ - నామ్ పరిధిలో కొనసాగడంతో పాటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా జాతీయస్థాయిలో విశిష్ట సేవలకు 'బెస్ట్ ఎక్సలెన్సీ' అవార్డు అందుకున్నది. అటువంటి మార్కెట్ లో రోజురోజుకు సరుకుల రాబడి తగ్గిపోయి మార్కెట్ ప్రతిష్ట, ప్రభావం కోల్పోయే పరిస్థితికి చేరువవుతోందనే విమర్శలు వస్తున్నాయి.

# ఆసక్తికరంగా కల్వకుంట్ల ఫ్యామిలీ పాలిటిక్స్

నిజామాబాద్, ఏప్రిల్ 15, వరంగల్‌లో బీఆర్‌ఎస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ప్లీనరీ సభపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సైలెంట్ అయ్యారు. ఆమెకు పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఆహ్వానం లేదా? అందుకే సన్నాహక సమావేశాలకు గైర్హాజరు అవుతున్నారా? ప్రస్తుతం గులాబీపార్టీ శ్రేణుల్లో ఇవే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.. దానికి తగ్గట్లే నిజామాబాద్ జిల్లా నేతల సమావేశాలకు సైతం ఆమె హాజరుకావడం లేదు. పార్టీ పరంగా సరైన ప్రాధాన్యత లేకపోవడంతో ఆమె సొంత ప్లాట్ ఫాం జాగృతితో యాక్టివిటీస్ చేస్తున్నారనే చర్చజరుగుతుంది. ఇక మున్ముందు కూడా మరింత దూకుడు పెంచాలని కవిత ఆలోచిస్తున్నట్లు సమాచారం. గులాబీ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకొని ఈ నెల 27న వరంగల్ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఆ సభను విజయవంతం చేసేందుకు గులాబీపార్టీ సకల ఏర్పాట్లు చేస్తోంది. ఎక్కడికక్కడ పార్టీ కేడర్‌ను సైతం పార్టీ నాయకులు సన్నద్ధం చేస్తున్నారు. నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ జనం తరలింపుపై సలహాలు, సూచనలు తీసుకుంటూ ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఎవరికివారు బిజీగా ఉన్నారు. కానీ కవిత మాత్రం పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు, వరంగల్ సభ ఏర్పాట్లకు సంబంధించి సైలెంట్‌గా ఉన్నారు. ఇంతకూ వేడుకలను ఆహ్వానం అందలేదా?.. కావాలని పార్టీ ఆమెను పక్కన పెట్టిందా? అనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఎప్పుడు పార్టీలో యాక్టివ్ గా ఉండే కవిత పార్టీ సభ విషయంలో ఎందుకు స్పందించడం లేదనేది ఆమె క్యాడర్‌కే అంతుపట్టడం లేదంట. గ్రేటర్‌లో జరుగుతున్న పార్టీ సన్నాహక సమావేశాల్లో సైతం పాల్గొనడం లేదు. కావాలని ఆహ్వానించడం లేదా? లేకుంటే ఆమె తెలంగాణ జాగృతి సంస్థ ప్రోగ్రామ్స్‌తో బిజీగా ఉండటంతో పాల్గొనడం లేదా? అసలు పార్టీలో ఏం జరుగుతుందనేది ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా కవిత ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా విజయం సాధించిన కవిత 2019లో ఎంపీ ఎన్నికల్లో ఓడిపోయారు. 2020లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్సీగా విజయం సాధించారు. తిరిగి 2021



నవంబర్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండోసారి విజయం సాధించారు. ఆ జిల్లాల్లోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో మంచి పట్టుకుంది. కేడర్ , నేతలతోనూ పరిచయాలు ఉన్నాయి. పార్టీ సన్నాహక సమావేశాలు అన్ని జిల్లాలతో పాటు నిజామాబాద్ జిల్లాలోని నియోజకవర్గాల్లోనూ జరుగుతున్నాయి. అయితే కవిత మాత్రం ఇప్పటివరకు వెళ్లలేదు. పార్టీ కేడర్ ను సభకు సన్నద్ధం చేయడం లేదు. అంతేకాదు ఇటీవల వారం రోజులపాటు ఉమ్మడి జిల్లాల ముఖ్య నేతలతోనూ ఎర్రవెల్లి ఫాం హౌజ్ లో కేసీఆర్ అధ్యక్షతన సమావేశాలు జరిగాయి. ఆ సమావేశాలకు సైతం కేసీఆర్ కుమార్తె వెళ్లలేదు. ఇప్పుడు సొంత జిల్లా నిజామాబాద్ లో జరుగుతున్న సమావేశాలకు దూరంగా ఉంటున్నారు. దాంతో ఆమెకు పార్టీ సమావేశాలు నిర్వహించమని చెప్పలేదా? ఆ జిల్లా అధ్యక్షుడు ఆహ్వానించడం లేదా? అసలు పార్టీ పెద్దలే ఆమెను దూరం పెడుతున్నారా? అనేది తెలంగాణ జాగృతి కార్యకర్తల్లో తీవ్ర గందరగోళానికి కారణమవుతుంది. అయితే పార్టీ సమావేశాలు నిర్వహించమని ఆదేశాలు లేకపోవడంతోనే కవిత ఆ జిల్లాకు వెళ్లడం లేదంట కవిత సొంత ప్లాట్‌ఫాం జాగృతితో యాక్టవిటీస్‌ను ముమ్మరం చేశారు. తెలంగాణ కళలు, సంస్కృతిపై జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టి.. ప్రాచుర్యం కల్పించేందుకు 2006 ఆగస్టులో ఆమె తెలంగాణ జాగృతి సంస్థని ఏర్పాటు చేశారు. నాటి నుంచి జాగృతి సంస్థ బతుకమ్మ ఉత్సవాలతో పాటు సేవాకార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తుంది. ప్రస్తుతం బీసీ, మహిళ అంశంతో ముందుకు సాగుతుంది. 42శాతం రిజర్వేషన్లపై పోరాటం సాగిస్తూనే మరోవైపు పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ప్రతిష్టించాలన్న డిమాండ్‌తో ప్రతిజిల్లాలో ధర్నాలు, నిరసనలు, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఏవి దృష్టికి వచ్చినా వాటిపై గళం వినిపిస్తున్నారు. జాగృతితో పాటు పూలే ఫ్రంట్ తో కార్యచరణ కొనసాగిస్తున్నారు. నె క్లెస్ రోడ్డు పరిసరాల్లో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ యోచనను స్వాగతిస్తున్నట్లు కవిత ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్యాంక్ బండ్‌పై విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన చేయడం అభినందనీయమన్నారు. అలాగే అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అదలా ఉంటే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా మండలిలో ప్రభుత్వం కులగణన తప్పుల తడకగా ఉందని ఆరోపిస్తూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు వాకౌట్ చేశారు. కానీ కవిత మాత్రం మండలిలోనే ఉండటం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వానికి ఆమె సపోర్టు చేస్తున్నారనే ప్రచారం సైతం జరిగింది. కవిత తీసుకుంటున్న నిర్ణయాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారాయి. అసెంబ్లీలో పూలే విగ్రహం కోసం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నామని సహకరించాలని వామపక్షాల మద్దతు కోరుతున్నారు. సీపీఎం జాగృతి కార్యక్రమాలకు మద్దతు ఇస్తామని, కానీ బీఆర్‌ఎస్ పార్టీగా చేస్తే మాత్రం ఇవ్వబోమని ఖరాఖండిగా చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం. మరోవైపు సీపీఐ పార్టీ మద్దతు సైతం కూడగడుతున్నారు. ఆ పార్టీ నేతలతోనూ ఒకటి రెండ్రోజుల్లో భేటీ కాబోతున్నట్లు సమాచారం. జాగృతి చేసే కార్యక్రమాలకు కలిసి వచ్చే పార్టీలన్నంటితోనూ ముందుకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ప్రజాసమస్యలపై పోరాటాల్లో మరింత దూకుడు పెంచేందుకు కవిత సిద్ధమవుతున్నారంట. గతంలో ఎన్నడూ లేని విధంగా సొంతంగా రాజకీయంగా ఎదగాలని, తన సత్తా ఏంటో చూపాలని భావిస్తున్నట్లు సమాచారం. అందుకే ఒక వైపు జాగృతి, మరోవైపు పూలే ఫ్రంట్ తో ప్రజలకు దగ్గరై, రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి కీలక నేతగా ఎదిగేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆమె అనుసరిస్తున్న వ్యూహాలే స్పష్టం చేస్తున్నాయంటున్నారు. ఎఅందులో భాగంగానే జాగృతి కమిటీలు గ్రామస్థాయిలో ఏర్పాటు చేసి సంస్థను పటిష్టం చేయాలని ప్లాన్ చేస్తున్నారంట. మొత్తమ్మీద కల్వకుంట్ల ఫ్యామిలీ పాలిటిక్స్ ఆసక్తికరంగా తయారయ్యాయిప్పుడు.

# ఆచితూచి అడుగుల్లో గులాబీ దళపతి



హైదరాబాద్, ఏప్రిల్ 15, కేసీఆర్‌కు రాజకీయాలు అనగా చెరువులో చేపలకు ఈత నేర్పడం వంటిది. అంత సహజం, అంత సులభం! తెలంగాణ ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించి, రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఆయన, 2014 నుంచి?2023 వరకు తెలంగాణను ముఖ్యమంత్రిగా నడిపించారు. అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లారు. అలాంటి నాయకుడికి ఎప్పుడు, ఎలా రాజకీయం చేయాలో బాగా తెలుసు. అందుకే ఇప్పుడు ఆయన జనంలోకి రాకుండా, నీడలో నిశ్శబ్దంగా తన వ్యూహాలను రచిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచాయి. ఇంకా నాలుగేళ్లకు పైగా అధికారం వారి చేతిలోనే ఉంది. అయితే, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ కొంత వెనుకబడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్ని పథకాలు అమలైనప్పటికీ, ఇంకా చాలా హామీలు నెరవేరాల్సి ఉంది. అంతేకాదు, కాంగ్రెస్‌లో అంతర్గత గ్రూప్ రాజకీయాలు, నాయకుల మధ్య సమన్వయ లోపం కూడా బయటకు కనిపిస్తున్నాయి. ఈ పరిస్థితులను కేసీఆర్‌దూరం నుండి గమనిస్తున్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పట్ల అసంతృప్తి క్రమంగా పెరుగుతుందని, అది తమకు రాజకీయంగా లాభిస్తుందని ఆయన ఆశిస్తున్నారని బీఆర్‌ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ పాలన "వక్యానికి" చేరే వరకు వేచి చూడాలని కేసీఆర్ భావిస్తున్నారట. ఇప్పుడే జనంలోకి వెళ్లి కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉండదని కేసీఆర్ అభిప్రాయపడుతున్నారు. బదులుగా, సరైన సమయంలో, ప్రజల్లో అసంతృప్తి గరిష్ట స్థాయికి చేరినప్పుడు బయటకు వచ్చి మాట్లాడితే, ఆ మాటలు జనంలో బలంగా ప్రతిధ్వనిస్తాయని ఆయన నమ్ముతున్నారు. ఈ వ్యూహంతోనే ఆయన ఇప్పట్లో బహిరంగ సభలు, ర్యాలీలకు దూరంగా ఉంటున్నారు. అయితే, నిశ్శబ్దంగా ఉన్నప్పటికీ, ఆయన రాజకీయంగా నిష్క్రియంగా లేరు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో పార్టీ నాయకులతో సమావేశాలు నిర్వహిస్తూ, బీఆర్‌ఎస్‌ను బలోపేతం చేసే వ్యూహాలను రూపొందిస్తున్నారు. అదే సమయంలో, తనకు ఇష్టమైన వ్యవసాయాన్ని కూడా పర్యవేక్షిస్తూ సమయాన్ని గడుపుతున్నారు. ఏప్రిల్ 27వ తేదీన బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవంజరగనుంది. ఈ సందర్భంగా కేసీఆర్ బహిరంగ సభలో పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంటున్నాయి. ఈ సభలో ఆయన తమ పార్టీ బలాన్ని చాటడంతో పాటు, కాంగ్రెస్ హామీల అమలులో విఫలమైన తీరును ఎత్తిచూపవచ్చు. అయితే, ఈ సభ తర్వాత ఆయన మళ్లీ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యే అవకాశం ఉందని అంటున్నారు. కాంగ్రెస్‌కు ఇంకా 45 నెలలకు పైగా అధికారం ఉంది. ఈ సమయంలో వారు చేసే తప్పిదాలే బీఆర్‌ఎస్‌కు రాజకీయంగా లాభిస్తాయని కేసీఆర్ ఆలోచిస్తున్నారు. ఆయన దృష్టి 2026 లేదా అంతకు మించి ఉన్నట్లు బీఆర్‌ఎస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అప్పటి వరకు పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడం, యువ నాయకులను ప్రోత్సహించడం, కాంగ్రెస్ బలహీనతలను జనంలోకి తీసుకెళ్లడం వంటి వ్యూహాలపై ఆయన దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.

## వేలానికి గోల్కొండ రాయల్ డైమండ్..

హైదరాబాద్, ఏప్రిల్ 15, ఇప్పుడు అదే వజ్రం జెనీవాలోని ఫోర్ సీజన్స్ హోటల్ డెస్ బెర్గ్స్‌లో వేలానికి ఉండనుంది. అప్పట్లో ఇండోర్ మహారాజు వద్ద ఈ ఉంగరం ఉండేదని క్రిస్టీస్ ఇంటర్నేషనల్ జ్యుయెలరీ చీఫ్ రాహుల్ కడాకియా అన్నారు. ఇటువంటి ఉంగరం ఎన్నడూ వేలానికి రాలేదని తెలిపారు. వేలంలో ఇది రూ. 300కోట్లు?రూ .430కోట్లమధ్యఅమ్ముడుపోవచ్చని చెప్పారు. ఇలాంటి చాలా అరుదైన, విలువైన వజ్రాలు జీవితకాలంలో ఒకసారి మాత్రమే వేలానికి వస్తాయని రాహుల్ కడాకియా అన్నారు. ప్రపంచ ప్రఖ్యాత సంస్థ అయిన తమ క్రిస్టీస్ 259 సంవత్సరాలుగా పనిచేస్తోందని తెలిపారు. ఇన్నేళ్లుగా క్రిస్టీస్ ప్రపంచంలోని అత్యంత ప్రసిద్ధ, ముఖ్యమైన వజ్రాలను విక్రయించిందని అన్నారు. తమ వేలంలో గతంలో అమ్ముడైన ప్రసిద్ధ గోల్కొండ వజ్రాలకు ఉదాహరణలుగా పలు డైమండ్ల పేర్లను ఆయన వివరించారు. ఆర్చ్‌డ్యూక్ జోసెఫ్ డైమండ్, ప్రిన్సీ డైమండ్, విట్టెల్స్‌బాచ్ డైమండ్ వంటివాటిని అమ్మామని చెప్పారు. రాజ వారసత్వం, అసాధారణ రంగు, పరిమాణంతో 'ది గోల్కొండ బ్లూ' డైమండ్ ప్రపంచంలోనే అత్యంత అరుదైన నీలి రంగు వజ్రాలలో ఒకటని రాహుల్ కడాకియా ఒక ప్రకటనలో తెలిపారు. క్రిస్టీస్ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం.. ఎఎకు చెందింది. 1923లో మహారాజ తండ్రి ఈ వజ్రంతో కూడిన ఒక బ్రాస్లెట్‌ను తయారు చేయాలని ఫ్రాన్స్‌కు చెందిన ప్రసిద్ధ లగ్జరీ ఆభరణాల బ్రాండ్ చౌమెట్‌కి ఆర్డర్ ఇచ్చారు. అంతకు ముందు అదే ఆభరణాల సంస్థ నుంచి "ఇండోర్ పియర్స్" అనే రెండు గోల్కొండ వజ్రాలను ఆయన కొనుగోలు చేశారు. దశాబ్ద కాలం తర్వాత మహారాజు ప్రసిద్ధ ఫ్రెంచ్ లగ్జరీ ఆభరణాల కంపెనీ మౌబౌసిన్‌కు మరో ఆర్డర్ ఇచ్చారు. ఈ కంపెనీ 'ది గోల్కొండ బ్లూ' డైమండ్‌ను రీడిజైన్ చేసిఇండోర్‌పియర్ వజ్రాలతోపాటుహారంలో చేర్చింది. న్యూయార్క్ కు చెందిన హ్యారీ విన్‌స్టన్ అనే ప్రసిద్ధ ఆభరణాల వ్యాపారి 1947లో 'ది గోల్కొండ

## వృద్ధురాలిని చంపి..మృతదేహంపై డాన్సు చేసి?

మేడ్చల్ కుషాయిగూడలో కిరాతకం బయటపడింది. ఒక యువకుడు 70 ఏళ్ల వృద్ధురాలిని చంపి మృతదేహంపై డాన్సులు చేసాడు. మృతదేహంపై డాన్సులు చేస్తూ సెల్ఫీ వీడియో తీసాడు. సెల్ఫీ వీడియోలని తన మిత్రులందరికీ షేర్ చేసాడు. ఒంటరిగా ఉంటున్న కమలను యువకుడు ఉరివేసి హత్య చేసాడు. హంతకుడు కమలాదేవి కి చెందిన షాపులో రెంటుకు ఉంటున్నాడు. అద్దె విషయంలో యువకున్ని వృద్ధురాలు కమలాదేవి మందలించింది. దాంతో ఆమెపై యువకుడు కక్ష పెంచుకున్నాడు. 11వ తేదీన వృద్ధురాలని చంపి తాళం వేసి పారిపోయాడు. ఇంట్లోంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి మృతదేహాన్ని రికవరీ చేసుకొని పోస్టుమార్టం కోసం పంపారు. యువకుడు పంపిన వీడియో బెంగళూరులో వైరల్ కావడంతో పోలీసులకు సమాచారం చేరింది. హంతకుడికోసం పోలీసులు గాలిస్తున్నారు.

## యువతి మృతి..బంధువుల అందోళన

నల్గొండనిడమానూరు (మం) బొక్క మంతల పాడు గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. ధర్మారపు మల్లేశ్వరి అనే యువతి హైదరాబాద్ లో మృతి చెందింది. అదే గ్రామానికి చెందిన కుక్కల జాన్ రెడ్డి అనే యువకుడితో కలసి సహజీవనం చేసిందని ఆమెను కాదని జాన్ రెడ్డి మరొక యువతిని పెళ్లి చేసుకోవడం తో మల్లేశ్వరి మృతి చెందింది. మల్లేశ్వరీ మృతి చెందిద లేక చంపారా అనుమానం తో యువకునీ ఇంటి ముందు మృత దేహం తో మల్లేశ్వరి బందువులు ఆందోళన చేసారు. ఇంట్లో ఎవ్వరు లేకపోవడం తో మృత దేహం ను ఇంట్లో ఉంచి ఆందోళన చేసారు.

## ఎస్బిఐ బ్యాంకు లో భారీ అగ్నిప్రమాదం

### భారీగా ఎగిసిపడుతున్న మంటలు పొగలు

### వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరన్ కోట్ ఎస్బిఐ బ్యాంక్ నందు ఘటన

వికారాబాద్ ఏప్రిల్ 15వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరన్ కోట్ ఎస్బిఐ బ్యాంకు నందు అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం 9.30 నిమిషాలకు బ్యాంకు సెక్రటరీ గార్డు బ్యాంకు తాళాలు తీసి చూడగా ఒకసారిగా పోగలు వ్యాపించాయి దీంతో సెక్రెటరీ గార్డు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో ఉన్నత అధికారులు వచ్చి చూసేసరికి భారీగా మంటలు బ్యాంకు వ్యాపించ సాగాయి దీంతో అధికారులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో కోడంగల్ నుంచి ఫైర్ ఇంజన్ రావడం జరిగింది దీంతో మంటలు ఆర్పడం కొనసాగుతుంది అయితే బ్యాంకులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందా మరి ఏదైనా ఉందా అనేది ఇంకా తెలియాల్సి ఉంది అయితే బ్యాంకులో సరైన ప్రమాణాలు లేకపోవడం మని మరికొందరు అనుమానిస్తున్నారు బ్యాంకు పై భాగంలో ఇటీవల థర్మ కోల్ షీట్స్ తో పై కప్పు ఫర్నిచర్ గా ఏర్పాటు చేశారని దీని ద్వారా కూడా మంటలు అధికంగా వ్యాపించాయని పలువురు అనుమానిస్తున్నారు దీంతో పొగ ఆ ప్రాంతమంతా వ్యాపించడంతో వాహనదారులు కూడా ఇబ్బంది పడ్డారు. ఒక బ్యాంకుకు భద్రత ప్రమాణాలు లేకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది

## జేఎన్టీయూ లో హౌస్ కీపింగ్ సిబ్బంది ఆందోళన

హైదరాబాద్ ఏప్రిల్ 15,(న్యూస్ పల్స్)కూకట్పల్లి జేఎన్టీయూలో తమ జీతాన్ని పెంచాలని డిమాండ్ చేస్తూ హౌస్ కీపింగ్ సిబ్బంది ఆందోళనకు దిగారు. విధులకు హాజరుకాకుండా జేఎన్టీయూ క్యాంపస్ లో విధులు బహిష్కరించారు. రెండేళ్లుగా పోరాడుతున్న 500 రూపాయలు పెంచి పనులు చేయమంటున్నారని ఆరోపిస్తున్న సిబ్బంది ఈనెల 1000 రూపాయలు పెంచుతామని పెంచకుండా యూనివర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తున్నదని ఆరోపించారు.కార్మిక చట్టం ప్రకారం నెలకు 21000 వేతనం ఇవ్వాలని జేఎన్టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ విద్యార్థి నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## బావిలో దూకి తల్లికొడుకులు ఆత్మహత్య

సూర్యాపేట ఏప్రిల్ 15,(న్యూస్ పల్స్)చిలుకూరు మండలం కొత్త కొండాపురంలో దారుణం జరిగింది. వ్యవసాయ బావిలో దూకి తల్లికొడుకు ఆత్మహత్య చేసుకున్నారు. తల్లి బుడిగం వీరమ్మ, కుమారుడు నాగేశ్వరరావు ఆత్మహత్యకు పాల్పడ్డారు. రెండు రోజుల క్రితం వీరమ్మ అన్న దొంగరి నాగేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందాడు. తమ బాగోగులు చూసేవారు లేరని ఆందోళనతో మనస్థాపం చెంది తల్లి కుమారుడు ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానిస్తున్నారు.

## హై టెన్షన్ వైర్లు తాకి డ్రైవర్ మృతి

రంగారెడ్డి ఏప్రిల్ 15,)శంషాబాద్ పరిధిలోని గగన్ పహాడ్ లో విషాదం జరిగింది. ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గగన్ పహాడ్ పారిశ్రామిక వాడ లో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తో హై టెన్షన్ వైర్లు తగిలి కంటైనర్ లారీ డ్రైవర్ హరిహర రాయ్ మృతి చెందాడు. మృతుడు బీహార్ వాసిగా గుర్తించారు. డ్రైవర్ తన కంటైనర్ వాహనంతో గగన్ పహాడ్ వద్ద పారిశ్రామిక వాడ కు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. గత కొద్ది రోజుల క్రితం కంపెనీ ప్రాంతంలో అధికారులు సిమెంట్ రోడ్డు వేసారు. రోడ్డు ఎత్తు పెరగడంతో కంటైనర్ కి హై టెన్షన్ విద్యుత్ వైర్లు తగిలి డ్రైవర్ హరిహర రాయ్ మృతి చెందాడు. ఆర్జీఐఏ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయింది

దుబ్బాకఏప్రిల్ 15,దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పై సంచలన వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన బిల్డర్లు, పారిశ్రామి కవేత్తలు ప్రభుత్వాన్ని పడగొట్టాలంటున్నారు. తొగుటలో జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశంలో కొత్త ప్రభాకర్రెడ్డి మాట్లాడారు. అవసరమైతే ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని,ఆ ఖర్చును తాము భరిస్తామంటు న్నారు. పిల్లల నుంచి పెద్దల దాకా అందరూ కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారు, కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని అన్నారు.రాష్ట్రంలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. రాజకీయాల్లోకి వచ్చాక సిన్సియర్ ఉంటే కుదరడం లేదని దురుసుగా ఉంటే ఎలా ఉంటుందో చూపిస్తనని అన్నారు.

# 1,213 ఎకరాల్లో గులాబీ సమావేశం




వరంగల్, ఏప్రిల్ 15, 14ఏళ్ల ఉద్యమం.. పదేళ్ల అధికారం.. ఇప్పుడు ప్రతిపక్షంగా కదనోత్సాహం.. మొత్తంగా గులాబీసేన 25వసంతాలు పూర్తి చేసుకుంటోంది. అధికార పార్టీగా పదేళ్లపాటు పండగలా ఆవిర్భావ వేడుకలు చేసుకున్న కారు పార్టీ.. ఇప్పుడు విపక్షంగా రజోత్సవ వేడుకలకు సిద్ధమవుతోంది. ఉద్యమకాలం నుంచి సెంటిమెంటల్గా కలిసొచ్చిన వరంగల్, కరీంనగర్ జిల్లాలనే.. ఈ వేడుకలకు వేదికగా ఎంచుకున్న గులాబీపార్టీ.. అక్కడి నుంచే మరో అధ్యాయానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించుకుంది. ఉమ్మడి జిల్లాల మధ్య పొలిమేరల్లోనే మహాసభ నిర్వహణకు జోరుగా ఏర్పాట్లు చేస్తోంది. దీంతో ఈసారి బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు? రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.ఉద్యమ పార్టీగా, అధికారపక్షంగా ఇంతకు ముందు ఒకెత్తు.. ఇప్పుడు ప్రతిపక్షంగా మరో ఎత్తు. అందులోనూ 25ఏళ్ల రజతోత్సవ పండగ. అందుకే, మహాసభ నిర్వహణ ద్వారా.. తెలంగాణ నలుమూలల నుంచి కార్యకర్తలను, ప్రజలను రప్పించాలని చూస్తోంది గులాబీ సేన. అధికారంలో ఉండి ఉంటే ఆ రేంజ్ వేరేలా ఉండేది. కానీ ఇప్పుడు ప్రతిపక్షంగా.. ఎన్నో అడ్డంకులను అధిగమించి అనుకున్న స్థాయిలో మహాసభను విజయవంతం చేయడం పెద్ద టాస్క్ అనే చెప్పాలి. అందుకే, బీఆర్ఎస్ సభ ఇప్పుడు అటు రాజకీయవర్గా?ల్లోనూ, ప్రజల్లోనూ హాట్టాపిక్గా మారింది. ఇప్పటికే అన్ని జిల్లాలోనూ సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్న గులాబీ హైకమాండ్? అధికారం ఉన్నా, లేకున్నా.. బహిరంగసభల నిర్వహణలో మనల్ని కొట్టేటోడు లేరన్నట్టుగా మనోధైర్యాన్ని పార్టీ శ్రేణుల్లో నింపే ప్రయత్నం చేస్తోంది.ఆవిర్భావం నుంచి నేటి దాకా.. ఎన్నో ఒడిదుడుకుల్ని చూసిన బీఆర్ఎస్కు.. ఓటములు కొత్తకాకపోవచ్చు. కానీ, ఇటీవల అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎదురైన వరుస ఓటములు.. పార్టీ శ్రేణుల్లో తీవ్రనిరాశను నింపాయనే చెప్పాలి. అప్పట్నుంచి అధినేత కేసీఆర్ అడపాదడపా ఫామ్హౌజ్కు వచ్చిన నాయకులను ఉద్దేశించి మాట్లాడటమే తప్ప? బయటకు మాత్రం రాలేదు. దీంతో ఏప్రిల్ 27న జరగబోయే పార్టీ 25 వసంతాల వేడుకలో ఆయన ఏం మాట్లాడబోతున్నారనే ఆసక్తి గులాబీ శ్రేణులతో పాటు, ప్రజలు, అటు ప్రత్యర్థివర్గాల్లోనూ వ్యక్తమవుతోంది.ఉద్యమ ఆరంభం నుంచి బీఆర్ఎస్కు వెన్నంటి నిలిచిన కరీంనగర్, వరంగల్ జిల్లాలంటే.. గులాబీసేనకు విపరీతమైన సెంటిమెంట్. ఏ ఉప ఎన్నికలు వచ్చినా.. ఏ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినా.. ఇక్కణ్నుంచే సింహనాదం పూరించేవారు కేసీఆర్. గతంలో ఇక్కడ బీఆర్ఎస్ నిర్వహించిన సభలు సక్సెస్ అయిన తీరు కూడా అదే రుజువు చేస్తున్నాయ్. అందుకే అదే సెంటిమెంట్ను కంటిన్యూ చేస్తూ? వరంగల్ ? కరీంనగర్ జిల్లాల పొలిమేరల్లోనే ఈ మహా బహిరంగసభకు సన్నాహాలు చేస్తోంది బీఆర్ఎస్. దీని ఏర్పాటు మొదలు నిర్వహణవరకు.. అన్ని బాధ్యతలూ వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందిన నేతలకు అప్పగించిన అధినేత.. ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేస్తున్నారు.ఔఊ 563, ఎల్కతుర్తి గ్రామ శివారులోని 1,213 ఎకరాల్లో బీఆర్ఎస్ బహిరంగ సభ జరగనుంది. ఇందులో 159 ఎకరాల్లో సభా ప్రాంగణం ఉంటే.. మిగితా స్థలాన్ని పార్కింగ్, భోజనశాలలు, ఇతర సదుపాయాలను కల్పించేందుకు వాడుతోంది. రాష్ట్రం నలుమూలల నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలను, సాధారణ ప్రజలను తరలించేందుకు ఆర్టీసీ బస్సులను, ప్రైవేటు వాహనాలను ఏర్పాటు చేస్తోంది బీఆర్ఎస్ అధినాయకత్వం. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతుండటంతో.. ఈ మహాసభ ఃఖీకు మంచి బూస్టింగ్ అవుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సెంటిమెంట్ ప్లేసులో సభ.. కొత్తగా వచ్చిన కష్టాలనుంచి గట్టెక్కిస్తుందా అన్నది కూడా ఆసక్తిరపుతోంది. మరో భారీ విజయానికి ఇక్కడే నాందివేసుకోవాలని చూస్తున్న బీఆర్ఎస్కు, ఆ పార్టీ శ్రేణులకు.. అధినేత ఏం చెబుతారో, తదనంతర రాజకీయ పరిణామాలు ఎలా ఉంటాయో చూడాలి.

## తక్కువ ధరకే స్టీల్, సిమెంట్...

నల్గొండ, ఏప్రిల్ 15, తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభించిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలోని ఇండ్లులేని నిరుపేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఈ పథకాన్ని ఈ పథకాన్ని తీసుకొచ్చారు. ఈ పథకం కింద సొంత స్థలం ఉన్న అర్హులైన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం నాలుగు విడతల్లో ఆర్థిక సహాయం అందిస్తారు. ఒక్కో లబ్ధిదారునికి మొత్తం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం లభిస్తుంది. మొదటి విడతగా పునాది కోసం రూ. లక్ష, ఆ తర్వాత గోడల నిర్మాణం, పైకప్పు నిర్మాణం, చివరగా ఇళ్లు పూర్తి అయిన ఇలా నాలుగు విడతల్లో రూ. 5 లక్షలు అకౌంట్లలో జమ చేస్తారు. ఈ నేపథ్యంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. మొదటి దశలో అత్యంత నిరుపేదలకు, అర్హులకు మాత్రమే గృహాలను కేటాయించాలని అన్నారు. ఈ పథకం పారదర్శకంగా, నిరుపేదలకు న్యాయం చేసేలా అమలు కావాలని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇండ్లపై శనివారం సాయంత్రం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు కీలక సూచనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలు అత్యంత జాగ్రత్తగా పనిచేయాలన్నారు. కమిటీలు తయారు చేసిన అర్హుల జాబితాను తహశీల్దార్, ఎంపీడీవో, ఇంజినీర్లతో కూడిన మండల స్థాయి బృందం క్షేత్రస్థాయిలో స్వయంగా తనిఖీ చేసి, ధృవీకరించాలని సూచించారు.ఒకవేళ అనర్హులకు ఇండ్లు కేటాయించబడినట్లు తేలితే వెంటనే ఇందిరమ్మ కమిటీకి తెలియజేసి, ఆ స్థానంలో అర్హులైన వారికి గృహం మంజూరు చేయాలన్నారు. పథకంలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలన్నారు. దందాలకు పాల్పడే వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలన్నారు. అనర్హులు ఇండ్లు నిర్మించుకున్నట్లు తేలితే చట్టపరమైన చర్యలతో పాటు, వారు పొందిన నిధులను వసూలు చేయాలన్నారు. లబ్ధిదారుల సౌకర్యం కోసం అదనపు సదుపాయాలను కల్పించాలన్నారు. గృహ నిర్మాణంలో లబ్ధిదారులు తమ అవసరాలకు అనుగుణంగా 50 శాతం అదనపు స్థలాన్ని నిర్మించుకునే అవకాశం కల్పించాలని సీఎం సూచించారు.ఇందిరమ్మ ఇండ్లకు సిమెంట్, స్టీల్ వంటి నిర్మాణ సామగ్రిని సరసమైన ధరలకు అందుబాటులో ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపే లక్ష్యంతో రూపొందింది కాబట్టి ఈ పథకం అమలులో పారదర్శకత, నిజాయితీ ప్రధానంగా ఉండాలన్నారు. అర్హులైన వారికి మాత్రమే ఈ గృహాలు దక్కేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## పెద్దపల్లిలో నేతల సైలెంట్...

కరీంనగర్, ఏప్రిల్ 15, పెద్దపల్లి జిల్లా అంటే గుర్తొచ్చేది ఇద్దరు నేతలు. ఒకరు గతంలో పదేళ్లపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న దాసరి మనోహర్ రెడ్డికాగా? మరొకరు ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయ రమణారావు.. గతంలో ఇద్దరూ ఇద్దరే అన్నట్లుగా వ్యవహరించేవారు. నువ్వెంత అంటే నువ్వెంత అంటూ ఇద్దరి మధ్య మాటల యుద్ధం నడిచేది.నీ అవినీతి బాగోతం బయటకు తీస్తా అంటే?నీ అవినీతి అవినీతి బాగోతం కూడా బయటకు తీస్తానంటూ ఇద్దరు నిత్యం ఉప్పు-నిప్పులా ఉండేవారు. వీరిద్దరి మధ్య ఆరోపణలు, సవాళ్లు, ప్రతిసవాళ్లతో జిల్లా రాజకీయాలు హీటెక్కేవి. ఇదంతా 2023కు ముందు ఇద్దరి మధ్య జరిగిన పొలిటికల్ వార్. సీన్ కట్ చేస్తే.. 2023లో గులాబీ పార్టీ దారుణంగా ఓడిపోయింది.పదేళ్లపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా జిల్లాను ఏకచక్రాధిపత్యంగా ఏలిన దాసరి మనోహర్ రెడ్డి ఓడిపోయారు. కాంగ్రెస్ నేత చింతపల్లి విజయ రమణారావు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు. కాలం మారింది. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ గెలుపుతో పెద్దపల్లి జిల్లా రాజకీయాలు కూడా ఒక్కసారిగా మారిపోయాయి.అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు కయ్యానికి సై అంటూ కత్తులు దూసుకున్న ఇద్దరు నేతలు ఇప్పుడు ఒక్కసారిగా సైలెంట్ అయ్యారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న మనోహర్ రెడ్డి ఒక్కసారిగా దూకుడు తగ్గించారు. పార్టీ కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటున్నారట. ఏదైనా పార్టీ ప్రోగ్రామ్స్ ఉంటే అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారంట. అంతేకాదు క్యాడర్ కు సైతం అందుబాటులో ఉండడంలేదట. రాజకీయంగా మునుపటిలా దూకుడును ప్రదర్శించడంలేదట.ప్రత్యర్థులపై చేసే విమర్శల్లో వాడీవేడి లేకుండా చప్పగా సాగుతున్నాయంట ఆయన ప్రెస్ మీట్లు. కనీసం పార్టీ కార్యక్రమాల్లో అయినా యాక్టీవ్ గా ఉంటున్నారంటే అదికూడా లేదట. ఒక్క ఓటమితో మనోహర్ రెడ్డి తీరులో ఇంతలా మార్పు వచ్చిందేంటి అంటూ పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా పదేళ్ల పాటు రాజ్యమేలిన మనోహర్ రెడ్డి.. ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే పైన గానీ, కాంగ్రెస్ ప్రభుత్వంపైగాని పల్లెత్తు మాట కూడా అనకుండా ఎందుకు సైలెన్స్ గా ఉంటున్నారనేదే ఇప్పుడు ఎవరికీ అంతుచిక్కడంలేదట.మాజీ ఎమ్మెల్యే సైలెన్స్ పైనే పార్టీ నేతలు తలా ఒకరకంగా చర్చించుకుంటున్నారట. 2023కు ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న మనోహర్ రెడ్డిపై.. చింతపల్లి విజయ రమణారావు నిత్యం ఏదో ఒక ఇష్యూపై ఆరోపణలు చేస్తుండేవారు.. భూ ఆక్రమణలు, అక్రమ దందాలపై బహిరంగంగానే విమర్శలు చేశారు. అయితే ఎన్నికల తరువాత ఇప్పుడు ఒక్కసారిగా సీన్ మారి పోయింది. పెద్దపల్లి ఎమ్మెల్యేగా చింతపల్లి విజయ రమణా రావు పెద్దపల్లి గెలవడంతో? మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మౌన ముద్రలోకి వెళ్లారు. అందుకు కారణం కూడా లేకపోలేదు అంటున్నాయి కాంగ్రెస్ వర్గాలు.ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత కూడా మనోహర్ రెడ్డి భూ ఆక్రమణల భాగోతం బయట పెడతానంటూ ఎమ్మెల్యే విజయ రమణా రావు హెచ్చరించారు. బంధంపల్లి చెరువుతో పాటు, మనోహర్ రెడ్డికి సంబంధించిన స్కూళ్లు, హాస్టళ్ల లెక్కలు తీస్తానంటూ బహిరంగంగానే ప్రకటించారు. దీంతో అధికార పార్టీ ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తే..తనకే నష్టం జరుగుతుందని భావించి మాజీ ఎమ్మెల్యే సైలెన్స్ అయ్యారనే గుసగుసలు జిల్లా రాజకీయవర్గాల్లో విన్పిస్తున్నాయి.ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత మనోహర్ రెడ్డి భూ ఆక్రమాణలు బయట పెడతా.. విద్యా సంస్థలను కొలిపిస్తానంటూ హాట్ కామెంట్స్ చేసిన ఎమ్మెల్యే విజయ రమణరావు కూడా ఒక్కసారిగా సైలెన్స్ అయ్యారంట. మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిపై ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే మౌనంపై వహించడం వెనుక ఏం జరిగి ఉంటుందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతిపక్ష నాయకుడి నుండి అధికారం చేపట్టే వరకు విజయ రమణ హెచ్చరికలకే పరిమితమవడం వెనుకున్న మతలబు ఏంటనే సందేహాలు జిల్లా రాజకీయ నేతల్లో వ్యక్తమవుతున్నాయంట.ఇద్దరి మధ్య రాజీ ఏమైనా కుదిరిందా అంటూ రకరకాల పొలిటికల్ గాసిప్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయంట.

## గ్రూప్ వన్ వివాదాలు... ఫుల్ స్టాప్ ఎప్పుడు

హైదరాబాద్, ఏప్రిల్ 15, తెలంగాణలో 2024 అక్టోబర్లో జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల ఫలితాలు తీవ్ర వివాదానికి దారితీశాయి. ఈ పరీక్షల్లో 563 పోస్టుల కోసం 31,383 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. అయితే, ఫలితాల్లో అనేక అనుమానాస్పద అంశాలు బయటపడ్డాయని, ఇది భారతదేశంలోనే అతిపెద్ద పరీక్షా కుంభకోణంగా ఉండవచ్చని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు ఆరోపిస్తున్నారు. ఒకే హాల్ టికెట్ వరుసలో ఉన్న వందలాది మంది అభ్యర్థులకు ఒకే మార్కులు రావడం, కొన్ని పరీక్షా కేంద్రాల నుంచి అసాధారణ సంఖ్యలో టాపర్లు రావడం వంటి అంశాలు వివాదానికి కారణమయ్యాయి.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల ఫలితాలు 2025 ఏప్రిల్లో విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో ఒకే హాల్ టికెట్ వరుసలో ఉన్న 654 మంది అభ్యర్థులకు ఒకే మార్కులు, మరో వరుసలో 702 మందికి ఒకే మార్కులు రావడం సంచలనం రేపింది. ఈ అసాధారణ ఫలితాలు పరీక్షల మూల్యాంకనంలో పారదర్శకత లోపించిందని, సాంకేతిక లేదా మానవ తప్పిదాలు జరిగి ఉండవచ్చని అనుమానాలకు దారితీశాయి.హైదరాబాద్లోని కొన్ని పరీక్షా కేంద్రాల నుంచి అసాధారణ సంఖ్యలో టాపర్లు రావడం మరో వివాదాస్పద అంశం. కేవలం రెండు కేంద్రాల నుంచి 74 మంది టాపర్లు రావడం, 15 కేంద్రాల నుంచి అన్ని ర్యాంకులు రావడం సందేహాలను రేకెత్తించాయి.బీఆర్ఎస్ నాయకుల ఆరోపణల ప్రకారం, 563 పోస్టుల్లో టాప్ 500 ర్యాంకుల్లో ఒక్క తెలుగు మీడియం విద్యార్థి కూడా చోటు సంపాదించలేదు, ఇది మూల్యాంకనంలో పక్షపాతం ఉందనే అనుమానాలను బలపరిచింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ ఫలితాలను "భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద పరీక్షా కుంభకోణం"గా అభివర్ణించారు. ఆయన ఈ అనుమానాస్పద ఫలితాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులకు తెలంగాణ యువత పట్ల చిత్తశుద్ధి ఉంటే, వారు వెంటనే ఈ కుంభకోణంపై సీబీఐ విచారణకు మద్దతు ఇవ్వాలని ఆయన సవాలు విసిరారు.మూల్యాంకనంలో మూడవ దశ తనిఖీ జరగలేదని, రెండవ దశ మూల్యాంకనం కాంట్రాక్ట్ సిబ్బంది చేతిలో జరిగిందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఇది ప్రొఫెసర్లు లేదా శాశ్వత సిబ్బంది చేయాల్సిన పనిని అనధికార వ్యక్తులకు అప్పగించినట్లు చెప్పారు. పరీక్షలకు సంబంధించిన డేటా లీక్ అయినట్లు కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. దీనిపై సమగ్ర దర్యాప్తు అవసరమని డిమాండ్ చేశారు.ఈ వివాదాస్పద ఫలితాల నేపథ్యంలో హైదరాబాద్లోని అశోక్ నగర్లో వందలాది గ్రూప్-1 అభ్యర్థులు నిరసనలు చేపట్టారు. ఈ ఫలితాలను రద్దు చేసి, పారదర్శకంగా మళ్లీ మూల్యాంకనం చేయాలని వారు డిమాండ్ చేశారు. అశోక్ నగర్, సివిల్ సర్వీసెస్ కోచింగ్ కేంద్రాలకు కేంద్రంగా ఉండడంతో, ఈ నిరసనలు తీవ్ర రూపం దాల్చాయి. నిరసనకారులను అడ్డుకునేందుకు పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. కొందరు అభ్యర్థులను నిర్బంధించి, వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు, దీనిపై బీఆర్ఎస్, బీజేపీ నాయకులు తీవ్రంగా స్పందించారు.రాజకీయ మద్దతు: బీఆర్ఎస్తో పాటు, బీజేపీ నాయకులు కూడా అభ్యర్థులకు మద్దతుగా నిలిచారు. గతంలో బీజేపీ నాయకుడు బండి సంజయ్ కూడా గ్రూప్-1 అభ్యర్థుల నిరసనలకు మద్దతు ప్రకటించారు, అయితే సీబీఐ విచారణపై బీజేపీ నుంచి స్పష్టమైన స్పందన ఇంకా రాలేదు.తెలంగాణ గ్రూప్-1 పరీక్షల చుట్టూ గతంలో కూడా అనేక వివాదాలు చోటు చేసుకున్నాయి. 2022, 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన పరీక్షలు పేపర్ లీక్ ఆరోపణలతో రద్దయ్యాయి. ఈ నేపథ్యంలో, 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన పరీక్షలపై కూడా అనుమానాలు రావడం రాష్ట్రంలో యువతలో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. 2024లో జరిగిన గ్రూప్-1 పరీక్షలకు ముందు జీవో 29పై కూడా తీవ్ర వివాదం చెలరేగింది. ఈ జీవో రిజర్వేషన్ నిబంధనలను మార్చిందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ విషయంపై సుప్రీం కోర్టులో కేసు కొనసాగుతోంది. గతంలో జరిగిన పేపర్ లీక్ ఘటనలు, ఇప్పుడు ఫలితాల్లో అనుమానాస్పద అంశాలు టీజీపీఎస్సీ నిర్వహణలో పారదర్శకత లోపించిందనే ఆరోపణలను బలపరుస్తున్నాయి.ఈ విషయాన్ని రాజకీయంగా వినియోగించుకునే ప్రయత్నం చేస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తోంది. అదే సమయంలో, బీజేపీ కూడా ఈ వివాదంపై స్పందించాల్సిన ఒత్తిడిలో ఉంది, ఎందుకంటే అభ్యర్థులు బీజేపీ మద్దతు కోరుతున్నారు. ఈ వివాదం రాష్ట్రంలో ఉద్యోగార్థులను నిరాశపరిచింది. గత 13 ఏళ్లలో గ్రూప్-1 పరీక్షలు కేవలం రెండుసార్లు మాత్రమే జరగడం, ప్రతీసారి వివాదాలు తలెత్తడం వల్ల యువతలో ప్రభుత్వంపై విశ్వాసం సన్నగిల్లుతోంది.



# సజ్జల హవానేనా...

విజయవాడ, ఏప్రిల్ 15, వైసీపీ అధినేత జగన్ అధికారాన్ని కోల్పోయినా ఆయనలో మార్పు రాలేదని స్పష్టంగా తెలుస్తుంది. ఎంత మంది పార్టీ నేతలు వెళ్లింది కారణాలు ఎవరని చెప్పిందీ అందరికీ తెలుసు. అందరి వేళ్లూ చూపించిన వారినే అందలం ఎక్కించుకుంటుంటే ఇక జగన్ వైఖరిలో ఏం మార్పు వచ్చినట్లు? సీట్ల కేటాయింపుల దగ్గర నుంచి ముఖ్యమైన నిర్ణయాల వరకూ.. ఐదేళ్లలో అన్ని శాఖలపై పెత్తనం వెలగబెట్టిన సజ్జల రామకృష్ణారెడ్డికి మరోసారి జగన్ కీలక పదవి కట్టబెట్టడం పార్టీలోనే చర్చనీయాంశమైంది. సజ్జల రామకృష్ణారెడ్డిని పీఏసీ కన్వీనర్ గా నియమించడం జగన్ చేసిన అతి పెద్ద తప్పు అంటూ ఇప్పటికే వైసీపీ సోషల్ మీడియాలో పెద్దయెత్తున పోస్టులు కనపడుతున్నాయి.. అధికారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో సజ్జల రామకృష్ణారెడ్డి వ్యవహరించిన తీరు వివాదాలకు నిలయంగా మారింది. నాటి ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తే అది రాజకీయ విమర్శలు అని సరిపెట్టుకోవచ్చు. కానీ పార్టీని వీడి వెళ్లిపోతున్న నేతలందరూ సజ్జల వైపు చూపుతున్నారు. చివరకు జగన్ కు కష్టకాలంలో అండగా ఉండి ఆయనతో పాటు జైలుకు వెళ్లి పదహారు నెలలు గడిపి వచ్చిన విజయసాయిరెడ్డి కూడా కోటరీ అంటూ పరోక్షంగా సజ్జల రామకృష్ణారెడ్డి వైపు చూపారు. అంటే ఆయనపై పార్టీలో ఏ స్థాయిలో వ్యతిరేకత ఉందో అర్థం చేసుకోవచ్చు. పార్టీ నుంచి వెళ్లి పోయేవారు సజ్జల ను కార్నర్ చేస్తున్నారని జగన్ భావిస్తే అంతకంటే మించిన కామెడీ మరొకటి ఉండదు. ఎందుకంటే జగన్ కు తెలియకుండా సజ్జల రామకృష్ణారెడ్డి అనేక పనులు ఐదేళ్లలో చక్కపెట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ముఖ్యమైన పదవుల నియామకం నుంచి పార్టీ ఇన్ ఛార్జుల మార్పు వరకూ అంతా సజ్జల చెప్పినట్లే జరిగిందంటారు. జగన్ వద్దకు కనీసం వెళ్లేందుకు కూడా సజ్జల అంగీకరించేవారు కాదు. అంతా తన వద్దనే సర్దుబాటు చేసి మంత్రులను, ఎమ్మెల్యేలను పంపేవారు. జగన్ తనకు చెప్పారంటూ నేతలకు చెబుతుండటంతో అది నిజమేనని నమ్మిన నేతలు మౌనంగానే వెనక్కు వెళ్లిపోయేవారు. అలాగే క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు జగన్ దృష్టికి తీసుకెళ్లకుండా సజ్జల రామకృష్ణారెడ్డి అడ్డుకున్నారన్న విమర్శలు కూడా ఫ్యాన్ పార్టీలో వినిపించాయి.అలాంటి సజ్జల రామకృష్ణారెడ్డి గత ఎనిమిది నెలలుగా కొంత దూరంగా ఉంటున్నారు. అయితే జగన్ కూడా ఆయనను దూరం పెట్టారులే అని అందరూ అనుకున్నారు. కానీ పీఏసీ కమిటీ కన్వీనర్ గా నియమించడంతో జగన్ వద్ద సజ్జల రామకృష్ణారెడ్డి హవా ఏమాత్రం తగ్గలేదన్నది మరోసారి స్పష్టమయింది. సజ్జల వల్ల పార్టీకి ప్రయోజనం లేకపోగా, నష్టమేనని అందరూ చెబుతున్నప్పటికీ జగన్ మాత్రం మొండిగా వ్యవహరించడం పట్ల వైసీపీ సీనియర్ నేతలు సయితం ఒకింత ఇబ్బందులు పడుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్ల కాలంలో ఉన్న పరిస్థితులు వైసీపీలో ఏం మారలేదనడానికి సజ్జల రామకృష్ణారెడ్డి నియామకమే నిదర్శనమని అంటున్నారు. మరి సజ్జల వల్ల ఉపయోగం జగన్ కు మాత్రమే తెలుసా? ఆయన వైఖరిలో మార్పు రాదన్నది ఈ నియామకంతో వెల్లడయింది.మండిపడుతున్న సీనియర్లునమ్మకం.. ఈ మాట ఎంత దూరమైనా తీసుకెళ్తుంది. నమ్మకం ఉండాలి తప్ప.. అదే నమ్మకాన్ని గుడ్డిగా ఫాలో కాకూడదు. ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి చేస్తోంది అదే. ఏకంగా పార్టీని సజ్జల రామకృష్ణారెడ్డి చేతిలో పెట్టేశారు. తాను పార్టీ అధినేతగా కొనసాగుతుండగా.. పార్టీలో అత్యంత విలువైన రాజకీయ వేదికగా ఉన్న పొలిటికల్ అడ్వైజరీ కమిటీకి సజ్జల వారిని చైర్మన్ చేశారు. అంటే తన తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డి అన్ని అంటూ సంకేతాలు ఇచ్చారు. అయితే సజ్జల వల్లే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఈ పరిస్థితి వచ్చిందన్నది మెజారిటీ నేతల అభిప్రాయం. కానీ జగన్మోహన్ రెడ్డి దానిని విశ్వసించలేదు. సజ్జల రామకృష్ణారెడ్డి పై నమ్మకం పెట్టుకొని ఏకంగా పొలిటికల్ అడ్వైజరీ కమిటీ అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టారు.సజ్జల రామకృష్ణారెడ్డి ఎక్కడో సాక్షి ఎడిటోరియల్ డైరెక్టర్ గా ఉండేవారు. అటువంటి వ్యక్తిని తెచ్చి పార్టీ కార్యక్రమాలను అప్పగించారు. పార్టీ అధికారంలోకి రావడంతో ప్రభుత్వంలోనూ కీలక బాధ్యతలు కట్టబెట్టారు. చివరకు పార్టీలో కూడా విశేష హక్కులు కల్పించారు. కానీ జగన్మోహన్ రెడ్డి తో నడిచిన నేతలకు ఇది మింగుడు పడని విషయం. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సీనియర్లు సజ్జల విషయంలో భిన్నాభిప్రాయాలతో ఉన్నారు. అసలు రాజకీయాలతో సంబంధం లేని సజ్జలను తమపై రుద్దడాన్ని ఎక్కువమంది వ్యతిరేకిస్తున్నారు. గత ఐదేళ్ల వైసిపి అధికారంలో ఉండేటప్పుడు ఏ నిర్ణయం అయినా చెల్లి పోయింది. కానీ ఇప్పుడు సజ్జలను తమపై వేయడం ఏమిటన్న అభిప్రాయం సీనియర్లలో ఉంది.తెలుగుదేశం పార్టీకి పోలిట్ బ్యూరో ఉంది. దానిలో దాదాపు 30 మంది వరకు సభ్యులు ఉన్నారు. దానికి అధ్యక్ష పదవి అంటూ లేదు. పార్టీ అధినేత చంద్రబాబు.. పొలిట్ బ్యూరో సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ఆయన మార్గదర్శకంలోనే అత్యున్నత సమావేశంలో రాజకీయ నిర్ణయాలు తీసుకుంటారు. కానీ ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ లో అందుకు భిన్నం జరుగుతోంది. ఏకంగా ఆ కమిటీ అధ్యక్ష బాధ్యతలను సజ్జల రామకృష్ణారెడ్డికి అప్పగించారు జగన్. ఇది ఎంత మాత్రం వైసీపీ సీనియర్లకు రుచించడం లేదు. సజ్జల తీరు వల్లే పార్టీ ఓడిపోయింది అన్నది ఎక్కువమంది అభిప్రాయం. అటువంటి వారంతా ఇప్పుడు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇదేళ్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రభుత్వం పై పెత్తనం చేశారు సజ్జల రామకృష్ణారెడ్డి. ఆయన కుమారుడు భార్గవరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగాన్ని చూసేవారు. ఈ ఇద్దరు తండ్రి కుమారులు ఆర్థికంగా బలపడ్డారు. కానీ పార్టీకి మైనస్ చేశారు అన్నది సీనియర్ నేతల అభిప్రాయం. అందుకే సీనియర్లు సజ్జల తాజా నియామకాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఎవరి తీరుతో ఓటమి చెందామో.. అటువంటి వ్యక్తికి బాధ్యతలు ఇవ్వడం ఏమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. మొత్తానికైతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో సజ్జల నియామకం వివాదానికి దారి తీసినట్టు ఉంది.

# ఏపీకి వచ్చేస్తున్న ఫ్రీ బస్సులు




విజయవాడ, ఏప్రిల్ 15, ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు పథకం అమలుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు కనపడుతుంది. ఆర్టీసీపై భారం పడకుండా ఎలక్ట్రికల్ త్తు బస్సులను రాష్ట్ర ప్రభుత్వం రెడీ చేస్తుంది. అయితే ఈ పథకం త్వరలోనే అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించినట్లు తెలసింది. అందుకోసమే అంతా సిద్ధం చేసిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేయాలని నిర్ణయించి ఈ మేరకు ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే మొదటి దశలో కొన్ని బస్సులను కొనుగోలు చేసిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లోని ముఖ్యమైన నగరాలకు, పట్టణాలకు పంపుతూనిర్ణయం తీసుకుంది. తక్కువ ఖర్చుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించేందుకు ఇవి ఉపయోగపడనున్నాయి. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు పథకం పై వివిధ రాష్ట్రాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం ఆర్టీసీపై భారం పడకుండా ఉండేందుకు కొన్నిముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. గత ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు ఎన్నికల ప్రచారంలో స్పష్టమైన ఇచ్చిన హామీ అమలు చేయకపోతే మహిళల్లో వ్యతిరేకత వస్తుందని భావించిన ప్రభుత్వం త్వరలోనే ఈ పథకాన్ని అమలుచేయాలని భావిస్తూ ఎలక్ట్రికల్ బస్సులను పెద్ద సంఖ్యలో కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దీనివల్ల ఉచిత ప్రయాణం పెద్దగా ఖర్చు లేకుండానే, భారం ఆర్టీసీపైనా, ప్రభుత్వంపైన పడకుండానే నామమాత్రంగా వ్యయంఅవుతుందని ప్రభుత్వం అంచనాలు వేస్తుంది. నగరాలకు కేటాయించి... అందులోనూ కొన్ని నిర్ణయాలు ఇతర రాష్ట్రాలకు భిన్నంగా తీసుకుంది. ఉచిత బస్సు ప్రయాణం జిల్లాల వరకే పరిమితం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఎక్కువగా సిటీ బస్సుల్లో ఎక్కువ మంది ఉచితంగా నిత్యం తిరిగే అవకాశముందని భావించిన ప్రభుత్వం మొదటి దశలో 750 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేస్తుంది. ఇందులో వంద బస్సులు విశాఖపట్నానికి కేటాయించారు. మరో వంద బస్సులు విజయవాడకు ఇచ్చారు. గుంటూరుకు వంద, నెల్లూరుకు వంద, కర్నూలుకు యాభై బస్సులతో పాటు కాకినాడ, రాజమండ్రి, కడప మరియు అనంతపురం డిపోలకు 50 బస్సులు కేటాయించనున్నారు. తిరుపతితో పాటుమంగళగిరి డిపోలకు 50 బస్సులు కేటాయించారు. ఈ బస్సులకు ఛార్జింగ్ స్టేషన్లు సంబంధిత డిపోలలో ఏర్పాటు చేయనున్నారు. రద్దీ ఎక్కువగా ఉన్నచో?ట ఈ బస్సుల కేటాయింపు చేస్తూ భారం తగ్గించుకునే ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది

# వక్ఫ్ బోర్డుపై సుప్రీంకు వైసీపీ... తప్పు పట్టిన బీజేపీ

విశాఖపట్టణం, ఏప్రిల్ 15, వక్ఫ్ బోర్డు చట్టం విషయంలో వైఎస్ఆర్సీపీ వ్యవహరిస్తున్న తీరుపై ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. నాడు అధికారంలో ఉండి ఆంధ్రప్రదేశ్ అంతటా వక్ఫ్ భూములు లూటీ అయినప్పుడు కళ్లుమూసుకున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు ముస్లింల రక్షకుల్లా నటిస్తోందని విమర్శించారు. వైఎస్ఆర్సీపీ వక్ఫ్ చట్టాన్ని రక్షించడానికి కాదు ? వారి పాలనలో వక్ఫ్ ఆస్తులు కబ్జా చేసిన నేరస్తులను కాపాడడానికే నేడు సుప్రీంకోర్టు లో సవాల్ చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మైనారిటీలంటే నిజమైన ప్రేమ కాదు , వారిని ఓటు బ్యాంక్ గానే చూస్తున్నారన్నారు. ఇప్పుడేమో కోర్టులను కూడా వాడుకుని తమ పాపాల్ని కడిగేసుకునే ప్రయత్నం చేస్తున్నారని.. ఇది అసహ్యకరమైన రాజకీయ నాటకమని విష్ణు విమర్శించారు. వక్ఫ్ బిల్లును చట్టంగా చేయడం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టులో వైఎస్ఆర్సీపీ పిటిషన్ వేసింది. ముస్లిం సమాజం ఆందోళనలను పరిష్కరించడంలో వైఫల్యం, రాజ్యాంగ ఉల్లంఘనలను తీవ్రంగా పరిగణిస్తూ వక్ఫ్ చట్టాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశామని వైఎస్ఆర్సీపీ తెలిపింది. ఈ బిల్లు రాజ్యాంగంలోని ఆర్టికల్ 13, 14, 25 , 26 లను ఉల్లంఘిస్తుందని పిటిషన్లో పేర్కొంది. . ప్రాథమిక హక్కులు, చట్టం ముందు సమానత్వం, మత స్వేచ్ఛ , మతపరమైన వర్గాలు తమ సొంత వ్యవహారాలను నిర్వహించడానికి స్వయంప్రతిపత్తిని రాజ్యాంగం హామీ ఇచ్చిందన్నారు. సెక్షన్ 9 , 14 కింద ముస్లిమేతర సభ్యులను చేర్చడం వక్ఫ్ సంస్థల అంతర్గత పనితీరులో జోక్యంగా పరిగణించాలని.. ఈ నిబంధన బోర్డుల మతపరమైన లక్షణాన్ని, పరిపాలనా స్వచ్ఛను దెబ్బతీస్తుందని వైసీపీ తన పిటిషన్ లో పేర్కొంది. వక్ఫ్ చట్టం-2025 సవరణ బిల్లుపై సుప్రీంకోర్టులో పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు, ఇతర ముస్లిం సంస్థలు, ఈ చట్టం రాజ్యాంగ విరుద్ధమని, ముస్లిం ఆస్తుల సేకరణకు వ్యతిరేకమని వాదిస్తూ పిటిషన్ వేశాయి. అసదుద్దీన్ ఓవైసీ, తృణమూల్ కాంగ్రెస్ తో పాటు తమిళనాడులో రాజకీయ పార్టీ పెట్టిన విజయ్ కూడా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్లు ప్రధానంగా వక్ఫ్ చట్టంలోని సవరణలు రాజ్యాంగ విరుద్ధమని, మత స్వేచ్ఛను ఉల్లంఘిస్తాయని, వక్ఫ్ ఆస్తుల నిర్వహణపై ప్రభావం చూపుతాయని వాదిస్తూ దాఖలు చేశారు. నిజానికి వక్ఫ్ చట్టాన్ని పార్లమెంట్ లో వైఎస్ఆర్సీపీ వ్యతిరేకించింది. లోక్ సభలో బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారు. అయితే రాజ్యసభలో మాత్రం అనుకూలంగా ఓటేశారన్న ప్రచారం జరుగుతోంది. తాము బిల్లును వ్యతిరేకిస్తామని రాజ్యసభలో వైసీపీ పక్ష నేత సుబ్బారెడ్డి ప్రకటించారు. కానీ విపక్ష సభ్యులు .. వక్ఫ్ బిల్లును వ్యతిరేకించిన వారి ఓట్లు చూస్తే సరిపోలలేదు. మూడు ఓట్లు వక్ఫ్ బిల్లుకు మద్దతుగా ఎక్కువగా వచ్చాయి. అదే సమయంలో వ్యతిరేకించిన వారి ఓట్లు తక్కువగా వచ్చాయి. వైసీపీ సభ్యుల్లో ఒకరైన గుజరాత్ కు చెందిన పరిమిళ్ నత్వానీ బిల్లుకు అనుకూలంగా ఓటేశారని అంటున్నారు. ఆయన ఒక్కరే కాదని.. మరో ఇద్దరు, ముగ్గురు కూడా బిల్లుకు వ్యతిరేకంగా ఓటేశారని అంటున్నారు. విప్ జారీ చేశామని వైఎస్ఆర్సీపీ అంటున్నా.. ఓటింగ్ అయిపోయిన తర్వాత జారీ చేశారని టీడీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే తాము బిల్లును సమర్థించడం లేదని నిరూపించుకునేందుకు వైసీపీ కోర్టులోనూ పిటిషన్లు దాఖలు చేసినట్లుగా భావిస్తున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోక్ సభలో..రాజ్యసభలో వక్ఫ్ బిల్లును వ్యతిరేకించింది. కానీ రాజ్యసభ ఓటింగ్ సమయంలో కొంత మంది వైసీపీ సభ్యులు వక్ఫ్ బిల్లుకు మద్దతుగా ఓటేశారన్న ప్రచారం జరిగింది. అయితే తాము విప్ జారీ చేశామని వైసీపీ తెలిపింది. పలు పార్టీలు, వ్యక్తులు ఇప్పటికే సుప్రీంకోర్టులో పిటిషన్లు వేయగా వారితో పాటు వైసీపీ కూడా దాఖలు చేసింది.

# లిక్కర్ స్కాంలో రహస్యంగా విచారణ

నెల్లూరు, ఏప్రిల్ 15, ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాంలో కీలక నిందితుడిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి కోసం సిట్ బృందాలు గాలింపు ప్రారంభించాయి. హైదరాబాద్లో అరెటా హాస్పిటల్తో పాటు మరికొన్ని చోట్ల సిట్ బృందాలు సోదాలు చేస్తున్నాయి. హైదరాబాద్లో రాజ్ కసిరెడ్డి ఇల్లు, ఆఫీసుల్లోనూ సోదాలు చేస్తున్నారు. దాడుల్లో పాల్గొంటున్న సుమారు 10 నుంచి 15 సిట్ బృందాలు పాల్గొంటున్నాయి. వైఎస్ జగన్ ప్రభుత్వంలో ఐటీ సలహాదారుగా వ్యవహరించిన రాజ్ కసిరెడ్డి లిక్కర్ స్కాంపై సిట్ విచారణకు హాజరుకాకుండా తప్పించుకుని తిరుగుతున్నారు. ఆయన ముందస్తు బెయిల్ విజ్ఞప్తిని కోర్టు తిరస్కరించినా విచారణకు హాజరు కావడం లేదు. ఏపీ మద్యం స్కాంలో సైలెంట్గా సీఐడీ సిట్ తన తాను పని చేసుకుపోతోంది. కీలక పాత్రధారులకు నోటీసులు జారీ చేస్తోంది. వారంతా కోర్టుకు వెళ్తున్నారు. కానీ హైకోర్టులో మాత్రం సానుకూల ఫలితం రావడం లేదు. ఏపీ లిక్కర్ స్కాంలో కర్త, కర్మ, క్రియ కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అంటూ విజయసాయిరెడ్డి గతంలో ప్రకటించారు. రాజ్ కసిరెడ్డిపై సీఐడీ ఎప్పుడో దృష్టి పెట్టింది. నోటీసులు జారీ చేసింది. ఆయన నోటీసులను తాజాగా హైకోర్టులో సవాల్ చేశారు. తనపై దూకుడైన చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసి ఆయన పిటిషన్ డిస్మిస్ చేసింది. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి జగన్ ఐటీ సలహాదారుగా నియమించారు. ఏపీ లిక్కర్ స్కాంపై సీఐడీ చాలా లోతుగా దర్యాప్తు చేసింది. చాలా విషయాలు వెలుగులోకి తెచ్చిందని చెబుతున్నారు. ఏపీబీసీఎల్ మాజీ ఎండీ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి మొత్తం వ్యవహారాలపై రోజుల తరబడి స్టేట్ మెంట్ ఇచ్చారు. న్యాయమూర్తి ముందు కూడా వాంగ్మూలం ఇచ్చారు. దీంతో ఈ స్కాంలో కీలకంగా ఉన్న వారి గుట్టు అంతా బయటపడుతోందని చెబుతున్నరా?. ఇప్పటికే మిథున్ రెడ్డికి ఈ స్కాంలో ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. అయితే ఆయన సుప్రీంకోర్టు నుంచి రిలీఫ్ తెచ్చుకున్నారు. వైసీపీ హయాంలో లిక్కర్ పాలసీపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి . వైసీపీ గెలవగానే ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మద్యం దుకాణాలు ఏర్పాటు చేశారు. మద్యనిషేధం పేరిట దుకాణాలు తగ్గిస్తామని చెప్పి ఈ నిర్ణయం తీసుకున్నారు. అనూహ్యంగా బయట దొరికే బ్రాండ్ల మద్యం మొత్తం ఏపీలో బ్యాన్ చేశారు. కేవలం కొన్ని కంపెనీలు.. అది కూడా ఏపీ లోనే మద్యం అమ్మే కంపెనీలకే ఆర్డర్లు ఇచ్చారు. అవన్నీ వైసీపీ నేతలవన్న ఆరోపణలు ఉన్నాయి.

# భర్తే...యముడు...

## ఇంట్లో చెప్పకుండా రెండేళ్లు మేనేజ్

విశాఖపట్టణం, ఏప్రిల్ 156, వారిద్దరి కులాలు వేరు.. మనసులు కలిశాయి.. పెళ్లి చేసుకోవాలని డిసైడ్ అయ్యారు. పెళ్లి జరిగి రెండేళ్లు అయ్యింది. ఈ విషయాన్ని భర్త తల్లిదండ్రులకు చెప్పకుండా మేనేజ్ చేశాడు. భార్య గర్భవతి అయ్యింది. రేపో మాపో పండంటి బిడ్డకు జన్మ ఇవ్వనుంది. అంతలో కట్టుకున్న భార్యని ఆ లోకం నుంచి పంపించేశాడు భర్త. సంచలన రేపిన ఈ ఘటన విశాఖ సిటీలో చోటు చేసుకుంది. పోలీసులు చెప్పిన కథనం ప్రకారం.. దువ్వాడకు చెందిన జ్ఞానేశ్వర్, సిటీలోని ఓ ప్రాంతానికి చెందిన అనూషను ప్రేమించాడు. అనూష తల్లికి చూపు మందగించింది. నాలుగేళ్ల కిందట తండ్రి చనిపోయాడు. ఆ ఇంటికి ఆమె పెద్ద దిక్కు అయ్యింది. మూడేళ్లు కిందట జ్ఞానేశ్వర్ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. అయితే వీరిద్దరు కులాలు వేరు వేర్వేరుజ్ఞానేశ్వర్ రెండు ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలు నడుపుతున్నాడు. డబ్బులకు కొదవలేదు. పెళ్లి జరిగి మూడేళ్లు గడిచినా భార్యను తల్లిదండ్రులకు పరిచయం చేయలేదు జ్ఞానేశ్వర్. పెళ్లి జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పకుండా సిటీలో ఉద్యోగం చేస్తున్నానని వారిని నమ్మించాడు. అత్తమామల వద్దకు వెళ్దామని భార్య ఎప్పుడు అడిగినా రకరకాల కారణాలు చెప్పి తప్పించుకునేవాడు.భార్య అనూష గర్భవతి అయ్యింది. ప్రస్తుతం ఎనిమిదో నెల. వచ్చేవారంలో ఆమెకి డెలివరీ డేట్ ఇచ్చారు డాక్టర్లు. ఇప్పుడున్న సమయంలో భార్య డెలివరీ అయితే తల్లిదండ్రులతో లేనిపోని సమస్యలు వస్తాయని భావించాడు. ఇప్పుడున్న పరిస్థితుల్లో భార్యని ఏదోవిధంగా చంపేయడమే బెటరని నిర్ణయానికి వచ్చాడు.భార్యను వదిలించుకునేందుకు రకరకాల స్కెచ్లు వేశాడు. తనకు క్యాన్సర్ వచ్చిందని ఒకసారి, విడాకులు తీసుకుని వేరే పెళ్లి చేసుకోవాలని భార్యను కన్విన్స్ చేసే ప్రయత్నం చేసేవాడు. అందుకు భార్య ససేమిరా చెప్పింది. ఈ క్రమంలో భార్యభర్తల మధ్య తరచుగా గొడవలు జరిగేవి.గర్భిణిగా ఉన్న అనూషకు నెలలు నిండాయి. సోమవారం ఆమెని ఆసుపత్రిలో చేరాల్సి ఉంది. అక్కడే తన స్కెచ్ని పక్కాగా అమలు చేశాడు జ్ఞానేశ్వర్. ఆసుపత్రికి తోడు తీసుకెళ్లేందుకు అమ్మమ్మను రెండు రోజుల కిందట ఇంటికి పిలిచాడు. ఆదివారం రాత్రి భార్యాభర్తలు కలిసి నిద్రపోయాడు. ఇదే సరైన సమయమని భావించాడు భర్త.సోమవారం వేకువజామున నిద్రలో ఉన్న భార్యను గొంతు నులిమి హత్య చేశాడు. తెల్లారిపోయింది.. మనుమరాలు నుంచి కనీసం ఉలుకు పలుకు లేదు. దీంతో వాళ్ల అమ్మమ్మ కంగారుపడి జ్ఞానేశ్వర్ను పిలిచింది. పైకి ఏమీ తెలియనట్టు స్థానికులతో కలిసి భార్యను కేజీహెచ్కు తరలించాడు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు.దీనిపై స్థానికుల్లో అనుమానాలు మొదలయ్యాయి. చివరకు ఈ వ్యవహారం ' తీసుకుని విచారించారు పీఎం పాలెం పోలీసులు. దీంతో అసలు విషయం బయటపడింది. ప్రేమ పేరుతో అనూషను నమ్మించి మోసం చేశానని తెలిపాడు. ఆమెని వదిలించుకునే ప్రయత్నంలో హత్య చేసినట్టు అంగీకరించాడు.

# రాజధానిలోని అనంతవరంలో మంత్రి నారాయణ పర్యటన

అమరావతిమంత్రి నారాయణ రాజధానిలోని అనంతవరంలో పర్యటించారు. అమరావతి నిర్మాణ పనులకు అవసరమైన గ్రావెల్ కోసం కొండలను మంత్రి, సీఆర్డీయే, మైనింగ్ శాఖల అధికారులు పరిశీలించారు.మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్వాకంతో రాజధాని పనుల ప్రారంభానికి ఆటంకాలు వచ్చాయి. న్యాయపరమైన సమస్యలు అధిగమించేందుకు 8 నెలలు పట్టింది. 68 పనులకు సంబంధించి 42360 కోట్ల విలువైన పనులకు టెండర్లు పూర్తయ్యాయి. ఈ పనులన్నీ ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. అమరావతి పనులకు అవసరమైన గ్రావెల్ కోసం గనుల శాఖ 851 ఎకరాలు సీఆర్డీయే కు కేటాయించింది. గతంలో అనంతవరం కొండను సీఆర్డీయే కు కేటాయించారు...అయితే గత ప్రభుత్వంలో 8 మీటర్ల లోతు వరకూ తవ్వేశారు. ఇక్కడ భూమిని కూడా ఏదోక అవసరానికి ఉపయోగించాలని చూస్తున్నాం. రాజధాని లో ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ కట్టాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన. మంగళగిరి, తాడేపల్లి, గుంటూరు, విజయవాడ లను కలిపి మెగాసిటీ గా చేయాలనేది లక్ష్యం. ఎయిర్పోర్ట్ కోసం కనీసం 5 వేల ఎకరాలు అవసరం. ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకుంటే 30 వేల ఎకరాలు అవసరం. భూసేకరణ చేస్తే రిజిస్ట్రేషన్ ధర పై రెండున్నర రెట్లు మాత్రమే వస్తుంది. భూసేకరణ ద్వారా తీసుకుంటే రైతులు నష్టపోతారని...సమీకరణ చేయాలని స్థానిక ఎమ్మెల్యే లు కోరారు. ఇంకా దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అమరావతి నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేస్తాం. రాజధానిలో 92 పనులను 64,912 కోట్లతో చేస్తున్నామని అన్నారు.



# వణికే చలిలో ఫ్రీజింగ్ కీళ్లనొప్పులా? తగ్గాలంటే బెస్ట్ టిప్స్ ఇవే!



చలికాలం వచ్చింది. చలికాలంలో చాలా మంది కీళ్ళ నొప్పులతో బాధ పడుతూ ఉంటారు. ఉదయం నిద్ర లేచే సరికి కనీసం నడవలేని స్థితికి కూడా వెళ్తూ ఉంటారు. కీళ్ల నొప్పులు, ఒంటి నొప్పులతో బాధపడే వారి సంఖ్య ఈ సీజన్ లో విపరీతంగా ఉంటుంది. కీళ్లు గట్టి పడిపోవడం, జాయింట్లు సహకరించకపోవడంతో చాలామంది ఇబ్బందులు పడుతూ ఉంటారు. విటమిన్ డీ సప్లిమెంట్ తో కీళ్ళ నొప్పులకు చెక్ ఇక అలాంటి వారు కొన్ని చిన్న చిట్కాలతో ఈ నొప్పులు, బాధల నుండి ఉపశమనం పొందవచ్చు. చలికాలంలో చాలా మందికి విటమిన్ డీ లోపం వస్తుంది. సూర్య రశ్మి శరీరానికి తగలక విటమిన్ డీ లోపం ఏర్పడుతుంది. ఈ విటమిన్ డీ లోపాన్ని నివారించటం కోసం విటమిన్ డీ సప్లిమెంట్ తీసుకోవటం ఎంతో మంచిది. దీనివలన విటమిన్ డీ లోపం తగ్గి నొప్పులు తగ్గుతాయి. “ప్రతిరోజూ భోజనం తర్వాత మజ్జిగ తాగుతున్నారా? గుండె ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుంది?” కీళ్ళ నొప్పులు తగ్గాలంటే ఇది తప్పనిసరి చలికాలం కీళ్ళ నొప్పులతో బాధపడేవారు శరీరాన్ని హైడ్రేటెడ్ గా చూసుకోవాలి. శరీరం డీ హైడ్రేట్ కాకుండా తగిన నీళ్ళు తాగాలి. చలికాలం మనకు తెలీకుండానే తక్కువ నీళ్ళు తాగుతామని, ఫలితంగా బాడీ డీ హైడ్రేట్ అవుతుందని చెప్తున్నారు. ఫలితంగా కీళ్ళనొప్పుల సమస్య వస్తుందని అంటున్నారు. కనుక శరీరం హైడ్రేటెడ్ గా ఉంటే కీళ్ళ నొప్పులు కాస్త తగ్గే అవకాశం ఉందని చెప్తున్నారు. వేడిగా ఉంటేనే మంచి రిజల్ట్స్ చలికాలం చలికి శరీరంలో నొప్పులు, వాపులు బాధిస్తాయి. ముఖ్యంగా కీళ్ళ వాతం ఉన్నవారికి చలి కారణంగా ఫ్రీజింగ్ సెన్సేషన్ వస్తుంది. కనుక శరీరం వెచ్చగా ఉండేలా చూసుకోవాలి. వేడి కాపడం పెట్టుకుంటే కూడా కీళ్ళ నొప్పుల నుండి కాస్త ఉపశమనం లభిస్తుంది. లోకి సిక్కోలు కుర్రోడు ।కీళ్ళ నొప్పులు తగ్గాలంటే సమతుల ఆహారం ఇక కీళ్ళ నొప్పులు బాగా బాధిస్తున్న వారు ఈ శీతాకాలంలో సల్ఫర్ ఎక్కువగా ఉన్న ఆహారాలు తినాలి. అలాగే క్యాల్షియం ఎక్కువగా ఉన్న ఆహారాలు తినాలి.కీళ్ళ నొప్పులు బాధించేవారు సమతుల ఆహారాన్ని తీసుకోవాలి. అప్పుడు మన శరీరానికి కావాల్సిన పోషకాలు సంవృద్ధిగా అంది కీళ్ళ నొప్పుల నుండి ఉపశమనం లభిస్తుంది. ఇక ఆహారంలో ముఖ్యంగా సిట్రస్ ఫ్రూట్స్, టమాటాలు, క్యాబేజీ, బచ్చలికూర వంటివి ఆహారంలో భాగంగా చేసుకుంటే కీళ్ళ వాతం నుండి రిలీఫ్ వస్తుంది.

# పసుపును ఎక్కువగా తీసుకుంటున్నారా? ఇది ఎంత డేంజరో తెలుసా?

పసుపు అనేది ఆయుర్వేదం నుండి వచ్చిన ఒక ప్రసిద్ధ మసాలా ద్రవ్యం. ఇది తన యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. పసుపు ఆరోగ్యానికి ఎన్నో లాభాలను అందించగలదు, అయితే, ఏదైనా మంచి వస్తువును అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం అనేది మనందరికీ తెలిసిన విషయమే. అదే విధంగా, పసుపును అధికంగా తీసుకోవడం వల్ల కూడా కొన్ని దుష్ప్రభావాలు కలుగుతాయి. దీన్ని సరైన మోతాదులోనే తీసుకోవడం మంచిది. పసుపు ఎక్కువగా తీసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాలు 1. జీర్ణవ్యవస్థపై ప్రభావం పసుపులో ఉండే కర్కుమిన్ రసాయనం అధిక మోతాదులో తీసుకుంటే, ఇది జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. కడుపు నొప్పి, వికారం, అతిసారం వంటి జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. గ్యాస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది.ఇది చురుకైన కడుపు లేదా ఆమ్ల పిత్తం (అసిడ్ రిఫ్లక్స్) ఉన్నవారికి హానికరంగా ఉంటుంది. “పొట్లకాయ తిన్న తర్వాత తినకూడని ఆహారాలు.. పొరపాటున తిన్నారో..?” 2. రక్తహీనత పసుపు రక్తాన్ని పలుచబెట్టే లక్షణాన్ని కలిగి ఉంటుంది. అధికంగా తీసుకుంటే, రక్తం గడ్డకట్టడం మందగించవచ్చు. ఇది సర్జరీలు చేయించుకోవాల్సిన పరిస్థితులలో ప్రమాదకరమవుతుంది. పసుపు రక్తం గడ్డకట్టే ప్రక్రియను ప్రభావితం చేయవచ్చు. 3 రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడం డయాబెటిస్ ఉన్నవారు పసుపును అధికంగా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పడిపోవచ్చు. కొంతమందికి పసుపు పట్ల అలర్జీ రియాక్షన్లు రావచ్చు. ఇది చర్మంపై దద్దుర్లు, చర్మం ఎర్రబడటం లేదా దురదకు దారితీస్తుంది. 4. మూత్రపిండాల సమస్యలు పసుపులో ఆక్సలేట్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఎక్కువగా తీసుకుంటే, కిడ్నీ రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంది. పసుపు, రక్తం పలుచబెట్టే మందులు, డయాబెటిస్, లేదా బీపీ మందులతో కలిసితే, దుష్ప్రభావాలు మరింత పెరిగే అవకాశం ఉంది. “ఖాళీ కడుపుతో ఈ



ఒక్కజ్యూస్ తాగితే చాలు.. ఫ్యాట్ మొత్తం కరిగిపోవాల్సిందే!” 5. గర్భిణీ స్త్రీలపై ప్రభావం గర్భిణీ స్త్రీలు అధిక పసుపు తీసుకుంటే, ఇది గర్భస్రావం (మిస్కేరేజ్) లేదా హార్మోన్ల అసమతులతలకు దారితీస్తుందని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అధిక పసుపు తీసుకోవడం ద్వారా ఎస్ట్రోజెన్ హార్మోన్ల స్థాయిలు ప్రభావితమవుతాయి. హార్మోన్ సంబంధిత సమస్యలు ఉన్నవారు వైద్యుడి సలహా తీసుకోవాలి. 6. లివర్ పై ప్రభావం పసుపు అధికంగా తీసుకోవడం వల్ల లివర్ పై ఒత్తిడి పెరుగుతుంది, ఇది కాలేయ ఆరోగ్యం దెబ్బతినే అవకాశాన్ని పెంచుతుంది. అధిక మోతాదులో పసుపు తీసుకోవడం వల్ల చర్మం పసుపు రంగులోకి మారే అవకాశం ఉంది. ఎంత పసుపు తీసుకోవాలి? సాధారణంగా, రోజుకు 3 గ్రాముల పసుపును తీసుకోవడం ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడుతుంది. అయితే, మీరు ఏదైనా ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నట్లయితే లేదా ఏదైనా మందులు తీసుకుంటున్నట్లయితే, పసుపును తీసుకోవడానికి ముందు మీ వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. పసుపు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది కానీ, సమతుల్యతే ఆరోగ్యం అని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి.

# ప్రతిరోజూ భోజనం తర్వాత మజ్జిగ తాగుతున్నారా?

మజ్జిగ భారతీయ ఆహార సంస్కృతిలో ముఖ్యమైన భాగం. భోజనం తర్వాత మజ్జిగ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది శరీరానికి శక్తిని అందించడంతో పాటు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా కడుపు సమస్యలు తగ్గుతాయి, శరీర వేడి నియంత్రిస్తుంది. మజ్జిగలో జీలకర్ర పొడి, తేనె, మిరియాల పొడి కలిపి తాగితే అదనపు ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. 1. జీర్ణవ్యవస్థకు మేలు మజ్జిగలో ప్రొబయోటిక్స్ ఉండడం వల్ల పేగు ఆరోగ్యం మెరుగవుతుంది. ఇవి మంచివిధమైన బ్యాక్టీరియాను పెంపొందించి ఆహారాన్ని సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. భోజనం తర్వాత మజ్జిగ తాగడం గ్యాస్, అపచయం వంటి సమస్యలను తగ్గిస్తుంది. మజ్జిగ తాగడం వల్ల చర్మానికి మెరుపు అందిస్తుంది. ఇది లోపల నుండి చర్మాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది. “శీతాకాలంలో ఆకుకూరలు వీరికి డేంజర్... తెలుసుకోండి!” 2. శరీర శీతలీకరణ మజ్జిగ శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో సహాయపడుతుంది. భోజనం తర్వాత మజ్జిగ తాగడం గర్భిణీ స్త్రీలు లేదా ఎక్కువ వేడి పనులు చేసే వారికి చాలా ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగలో ఉండే పానీయాలు , జీరకాలు శరీరంలోని హానికరమైన టాక్సిన్లను బయటకు తీసివేయడంలో సహాయపడతాయి. ఇది కాలేయం, మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. 3. తేలికపాటి కొవ్వు నిర్వహణ మజ్జిగ తక్కువ కొవ్వును కలిగి ఉంటుంది, కాబట్టి ఇది భారం పెరగకుండా శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. ముఖ్యంగా డైట్ చూసుకునే వారు మజ్జిగను తీసుకోవడం ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం. భోజనం తర్వాత మజ్జిగ తాగడం గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. 4. హృదయ ఆరోగ్యం మజ్జిగలో ఉండే పోషకాలు రక్తపోటు స్థాయిలను నియంత్రిస్తాయి. ఇది హృదయానికి మేలు చేస్తుంది మరియు గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మజ్జిగలో క్యాల్షియం, విటమిన్ ఆ లు పుష్కలంగా ఉంటాయి, ఇవి ఎముకల బలానికీ ఆరోగ్యానికీ అవసరం. మజ్జిగను ప్రతిరోజూ తాగడం వలన ఎముకల సమస్యలు, ఆస్టియోపొరోసిస్ వంటి వ్యాధులు దూరంగా ఉంటాయి. తినేముందు ఒక్కసారి ఆలోచించండి..” ఖనీలివతీవట ఃఎ ఎఖఙ ంబీఇఃబితీనీని 2025.. ఆవశ్రీప్త్రతి అజీజూతిబిజీశ్రీబ లోకి సిక్కోలు కుర్రోడు । భోజనం తర్వాత మజ్జిగ తాగడం శరీరానికి చాలా ఆరోగ్యకరమైన అలవాటు. ఇది శరీరానికి ఉపశమనం కలిగించి, జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. కాబట్టి రోజువారీ జీవనశైలిలో మజ్జిగను తప్పనిసరిగా భాగం చేసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జలుబు లేదా గోరువెచ్చని వాతావరణం ఉన్నపుడు మజ్జిగను అధికంగా తాగకూడదు.

# మీడియా మీటింగ్‌లో క్యాన్సర్ చికిత్స చెప్పేసిన మాజీ ఎంపీ.. ఆంకాలజిస్టులు




మాజీ క్రికెటర్, కాంగ్రెస్ నేత నవజ్యోత్ సింగ్ సిద్ధూ పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఇటీవల ఒక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా తన భార్య క్యాన్సర్ చికిత్సపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. వాటిపై వివాదం రాజుకుంది. పలువురు వైద్యులు సిద్ధూ చెప్పిన మాటలను తప్పుపడుతున్నారు. అలా జరిగే ఛాన్స్ లేదంటూ బల్లగుద్ది చెబుతున్నారు. క్యాన్సర్ వ్యాధి చికిత్సలో కీమోథెరపీ, సర్జరీ మరియు రేడియేషన్ లదే కీలక పాత్ర. దీని బారి నుంచి బయటపడటానికి ఇతర మ్యాజిక్ ఫార్ములాలు ఏవీ లేవని ఆంకాలజిస్టులు చెబుతున్నారు. కానీ సిద్ధూ మాత్రం తన భార్య ఆ ప్రాణాంతకమైన వ్యాధిని సమతుల ఆహారం ద్వారా జయించారని చెప్పడం వివాదానికి దారితీసింది. కేవలం సంచలనం సృష్టించడం మరియు ప్రజలను తప్పుదారి పట్టించడం కోసం మాత్రమే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారంటూ క్యాన్సర్ వైద్యులు నిందించారు. “కాంగ్రెస్‌లో ఫస్ట్ వికెట్ డౌన్: పార్టీని గెలిపించలేని ప్రతి పీసీసీ అధ్యక్షుడి మీదా..!” తన భార్య బ్రెస్ట్ క్యాన్సర్‌ను జయించేందుకు పాల ఉత్పత్తులతో పాటు చక్కెర తినకపోవడం ప్రధాన కారణమని సిద్ధూ ఇటీవల విలేకరుల సమావేశంలో తెలిపారు. అంతేకాకుండా పసుపు మరియు వేపను ఎక్కువగా తినేదని, ఇది నయం చేయలేని క్యాన్సర్‌ను సైతం దూరం చేయడంలో సహాయపడిందని ప్రకటించారు. వైద్యులు ఆమెకు 5 శాతం మాత్రమే అవకాశం ఇచ్చారని వెల్లడించారు. అయినప్పటికీ సమతులిత ఆహారం మరియు జీవనశైలి అనుసరించడం ద్వారా స్టేజ్ 4 క్యాన్సర్‌ను అధిగమించిందంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రసారం చేయబడ్డాయి. ఈ వ్యాఖ్యలపై పలువురు వైద్యులు తీవ్రంగా స్పందించారు. ‘కేవలం ఒక మ్యాజిక్ ఫార్ములా ద్వారా చికిత్స చేయడానికి క్యాన్సర్ అనేది ఒకే వ్యాధి కాదు. క్యాన్సర్ కు సంబంధించిన ఉప రకం, నిర్దిష్ట క్యాన్సర్ కణాలలో జన్యు మార్పులు, మూల అవయవం, రోగనిర్ధారణ సమయంలో వ్యాధి వ్యాప్తి మరియు పరిధి సహా పలు కారకాలపై చికిత్స వ్యూహం ఆధారపడి ఉంటుంది’ అని మ్యాక్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ చైర్మన్ డాక్టర్ హరిత్ చతుర్వేది తెలిపారు. ‘డైట్ కంట్రోల్ లేదా డైట్ రీఏరేంజ్‌మెంట్‌లు, సహజ సిద్ధమైన పదార్థాలు తినడం వంటి మార్గాలు చికిత్సను భర్తీ చేయలేవు’ అని మరో ఆంకాలజీ కన్సల్టెంట్ వెల్లడించారు. దేశంలో ఏటా 9 లక్షల మందికి పైగా ప్రాణాలను బలిగొంటున్న ఈ వ్యాధిపై ప్రజలను తప్పుదారి పట్టించడం ద్వారా సమాజానికి హాని తలపెట్టారంటూ సిద్ధూపై ఆంకాలజిస్టులు ఫైర్ అవుతున్నారు.

# స్వీట్స్ తిన్న వెంటనే నీరు తాగుతున్నారా?.. అయితే ఈ విషయాలు తెలుసుకోని తినండి.

తీపిపదార్థాలు తినడం మనకి ఆనందం కలిగించడంతో పాటు శరీరానికి తాత్కాలిక శక్తిని అందిస్తుంది. స్వీట్స్ తినడం తర్వాత నీరు తాగడం అనేది చాలా సాధారణంగా విషయంగా కనిపిస్తుంటుంది. అయితే, ఈ అలవాటుకు ఆరోగ్య పరమైన కొన్ని ప్రభావాలు ఉంటాయి. స్వీట్స్ తిన్న వెంటనే నీరు తాగడం శరీరంలోని జీర్ణ ప్రక్రియపై ప్రభావం చూపుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. 1. జీర్ణవ్యవస్థపై ప్రభావం: స్వీట్స్ తిన్న తరువాత నీరు తాగితే, జీర్ణ ప్రక్రియకు అంతరాయం కలిగే అవకాశముంది. తీపి పదార్థాలు కడుపులో ఆమ్ల స్రవణాన్ని పెంచుతాయి, ఇది జీర్ణ ప్రక్రియకు అవసరం. ఈ సమయంలో నీరు తాగడం ఆమ్లాన్ని నీరసం చేస్తుంది. తద్వారా ఆహారం జీర్ణమయ్యే గతి మందగిస్తుంది. ఫలితంగా అజీర్ణం, గ్యాస్ సమస్యలు తలెత్తవచ్చు. “భోజనం తినేటప్పుడు నీళ్లు ఎక్కువగా తాగుతున్నారా..?” 2. రక్త చక్కెర స్థాయులు: స్వీట్స్ తినడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయులు పెరుగుతాయి. వెంటనే నీరు తాగడం ద్వారా ఆ స్థాయిలు మరింత వేగంగా పెరగవచ్చు, ఇది మధుమేహ రోగులకు హానికరం కావచ్చు. ఇది తాత్కాలికంగా రక్తంలో చక్కెర స్థాయిలను పెంచి, శక్తి తగ్గడాన్ని దారితీస్తుంది. 3. దంతాల సమస్యలు: స్వీట్స్ తిన్న వెంటనే నీరు తాగడం ద్వారా చక్కెరలు నేరుగా దంతాలకు అంటుకుని ఉండిపోతాయి. దీనివల్ల దంతాల క్షయం (టూత్ డికే)కి అవకాశం ఉంటుంది. 4. శరీర ఉష్ణోగ్రతలో మార్పు: స్వీట్స్ తినడం తర్వాత శరీర ఉష్ణోగ్రత స్వల్పంగా పెరుగుతుంది. ఈ సమయంలో నీరు తాగడం శరీర ఉష్ణోగ్రతలో అకస్మాత్తుగా మార్పునకు కారణమవుతుంది, ఇది కొన్నిసార్లు అసౌకర్యానికి దారి తీస్తుంది. “ంతీలతినిట ఐవతీతీతిలిజీశ్రీ..జైల్లో కేజ్రీవాల్ తిన్నది మూడు మామిడిపండ్లే: ఈడీ చీప్ అభియోగాలు” 5. ఆమ్లత్వం సమస్యలు: స్వీట్స్ తిన్న వెంటనే నీరు తాగితే కడుపులో ఆమ్లత్వం పెరగవచ్చు. ఇది అందులోని పీహెచ్ స్థాయిలను దెబ్బతీయడం ద్వారా జీర్ణ సంబంధిత సమస్యలను కలిగిస్తుంది. స్వీట్స్ తిన్న వెంటనే నీరు తాగడం అనేది చిన్న అలవాటుగా కనిపించినప్పటికీ, దీని వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు. కాబట్టి, తగిన గ్యాప్ తీసుకోవడం ద్వారా శరీరానికి కావలసిన పోషణను సక్రమంగా అందించవచ్చు. స్వీట్స్ తిన్న తర్వాత 30 నిమిషాలు గ్యాప్ తీసుకోవడం మంచిది. చల్లటి నీరు కాకుండా గోరు వెచ్చని నీరు తీసుకోవడం జీర్ణానికి అనుకూలంగా ఉంటుంది. తేనె నీటిని లేదా హెర్బల్ టీని స్వీట్స్ తిన్న తర్వాత తీసుకోవడం మంచి పరిష్కారంగా ఉంటుంది.






# గోపీచంద్ కోసం మరో ఇద్దరు క్యూలోనా!



టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని బాలీవుడ్ డెబ్యూ 'జాట్' తో భారీ విజయం అందుకున్నాడు. గోపీ అనుకున్న కమర్శియల్ పార్ములా అక్కడా వర్కౌట్ అయింది. ఇప్పటికే సినిమా బాక్సాఫీస్ వద్ద వసూళ్లతో దూసుకుపోతుంది. ఏప్రిల్ 10న రిలీజ్ అయిన సినిమాకు మంచి ఓపెనింగ్స్ దక్కాయి. పోటీగా మరో హిందీ చిత్రం కూడా లేకపోవడంతో జాట్ కి ఈ వారం కూడా బాగానే కలిసొస్తుంది. సన్నిడియోల్ యాక్షన్ సన్ని వేశాలకు నార్త్ ఆడియన్స్ బాగా కనెక్ట్ అవుతున్నారు.ఇడ్లీ ఫైట్ ఇప్పుడు మార్కెట్ లో ఊపేస్తుంది. ఇంటర్నెట్ లో లీక్ అయిన ఆ ఫైట్ సన్నివేశం యాక్షన్ ప్రియుల్ని అలరిస్తుంది. దీంతో తెలుగు రిలీజ్ కోసం ఆడియన్స్ యాక్షన్ ఆడియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అంతే కాదు బాలీవుడ్ హీరోలకు ఈ ఫైట్ బాగా కనెక్ట్ అయింది. దీంతో గోపీచంద్ కోసం అప్పుడే ఇద్దరు యాక్షన్ స్టార్లు క్యూలో ఉన్నారంటూ ప్రచారం మొదలైంది. అజయ్ దేవగణ్, టైగర్ ష్రాప్ ఇలాంటి యాక్షన్ స్టోరీలో నటించాలని ఉందనే ఆసక్తి వ్యక్తం చేస్తున్నారుట. 'జాట్' లో యాక్షన్ సన్నివేశాలు బాలీవుడ్ లో యాక్షన్ మేకింగ్ కి డిఫరెంట్ గా ఉండటంతో ఈ నయా స్టార్లు ఇద్దరు ఇంట్రెస్ట్ గా ఉన్నట్లు తెలుస్తుంది. ఇది టాలీవుడ్ మాస్ యాక్షన్ కావడం అక్కడ ఆడియన్స్ సహా హీరోలకు కొత్త అనుభూతి కలుగుతుంది. అందుకే ఈ నయా స్టార్లు ఆసక్తిగా ఉన్నట్లు కనిపిస్తుంది. అజయ్ దేవగణ్, టైగర్ ష్రాఫ్ ఇద్దరు భారీ యాక్షన్ స్టార్లే. యాక్షన్ లో వాళ్లకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది. మరి ఇద్దరు కాన్ఫిడెంట్ గా ముందుకొస్తే గోపీచంద్ కి ఎలాంటి అభ్యంతరం ఉండదు. టాలీవుడ్ లో స్టార్ హీరోలంతా బిజీగా ఉన్న నేపథ్యంలో అతడికి హీరోలు అవసరం ఉంది. అజయ్...టైగర్ లాంటి టాప్ స్టార్లు ముందుకొస్తే అతడెందుకు కాదంటాడు.

# అనిరుద్ కి పోటీగా మరో సంచలనం!

'కొలవరెడీ' పాటతో అనిరుద్ సౌత్ లో ఓ సంచలనంగా మారాడు. అటుపై అనిరుద్ సంగీతం అందించిన సినిమాలు వరుసగా విజయం సాధించడంతో పాటు రిలీజ్ కు ముందే ఆ సినిమాలు మ్యూజికల్ గా సంచలనం అవ్వడంతో అతడి పేరు ఇండస్ట్రీలో మారుమ్రోగిపోయింది. అటుపై 'విక్రమ్', 'జైలర్' విజయం తర్వాత పాన్ ఇండియాలో పెను సంచలనం అయ్యాడు. ఆ సినిమాలు పాటలు...బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో ఇండియా అంతా అతడి వైపు చూసింది. ఎవరీ యువ సంచలనం అంటూ అంతటా చర్చనీయాంశమయ్యాడు. 'దేవర'తోనూ మ్యూజికల్ గా మంచి సక్సెస్ అందుకున్నాడు. దీంతో తెలుగు సినిమా అవకాశాలు కూడా పెరిగాయి. అయితే అనిరుద్ కి పోటీగా ఇప్పుడో యువ సంచలనం రెడీ అయ్యాడు. అతడే జీ.వి ప్రకాష్. 'అమరన్', 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాలతో జీవి పేరు సౌత్ లో మారుమ్రోగిపోతుంది. 'అమరన్' బ్లాక్ బస్టర్ అవ్వడంతోనే జీవి పేరు బాగా వెలుగులోకి వచ్చేసింది.అందులో క్లాసిక్ సాంగ్స్ తో పాటు..అద్భుతమైన ఆర్ ఆర్ ని అందించి అటెన్షన్ డ్రా చేసాడు. ఇక రీసెంట్ రిలీజ్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ'లో ఆర్ ఆర్ లో అనిరుద్ కి సరైన రీప్లేస్ మెంట్ అవుతాడనే అంశం చర్చకొచ్చింది. గ్యాంగ్ స్టర్ స్టోరీలకు ఆర్ ఆర్ కొట్టాలంటే అనిరుద్ పేరే ఇప్పటి వరకూ వినిపించేది. కానీ 'గుడ్ బ్యాడ్ అగ్లీ 'తర్వాత అనిరుద్ లేకపోయినా జీవి వాయించేస్తాడు? అన్న ధీమా మేకర్స్ లో కనిపిస్తుంది. ఈ సినిమాకి అంతటి చక్కటి బీజీఎమ్ అందించాడు జీవీ. దీంతో ఇకపై జీవి-అనిరుద్ మధ్య బిగ్ ఫోటో తప్పదనే అంశం చర్చకొస్తుంది. జీవి ఇమేజ్ ఇప్పుడు రెట్టింటపు అవుతుంది. తెలుగులోనూ అవకాశాలు అందుకుంటున్నాడు. ప్రస్తుతం జీవి కోలీవుడ్ లో చాలా సినిమాలతో బిజీగా ఉన్నాడు. నటుడిగా కొనసా గుతూనే సంగీత దర్శకుడిగా కెరీర్ ని ముందుకు తీసుకెళ్తున్నాడు.



# పూరి సర్.. ఇద్దరు హీరోయిన్స్ సెంటిమెంట్!



డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ లైగర్, డబుల్ ఇస్మార్ట్ సినిమాలతో డిజాస్టర్‌లను చవి చూశారు. ప్రస్తుతం పూరితో సినిమా అంటే స్టార్ హీరోలు అవసరమా అనుకుంటున్నారు. డబుల్ ఇస్మార్ట్ తర్వాత పలువురు హీరోలతో టచ్‌లోకి వెళ్లేందుకు పూరి ప్రయత్నించారని, కానీ చాలా మంది హీరోలు ఆయనకు మొహం చాటారు అని గుసగుసలు వినిపించాయి. ఎట్టకేలకు విజయ్ సేతుపతితో సినిమాను పూరి కన్ఫర్మ్ చేశాడు. విభిన్న చిత్రాలు చేస్తూ ఆకట్టుకుంటున్న విజయ్ సేతుపతి ఈ సినిమాను ఒప్పుకున్నాడంటే కచ్చితంగా కథలో విషయం ఉండే ఉంటుంది. పూరి జగన్నాథ్ మార్క్ మాస్ ఎలిమెంట్స్‌తో పాటు, విజయ్ సేతుపతి మార్క్ వైవిధ్యం ఉంటుందనే నమ్మకం వ్యక్తం అవుతోంది. పూరి జగన్నాథ్ చివరగా 'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో హిట్ దక్కించుకున్నారు. రామ్ హీరోగా నటించిన ఆ సినిమాలో నిధి అగర్వాల్, నభా నటేష్‌లు హీరోయిన్స్‌గా నటించారు. ఇద్దరు హీరోయిన్స్ నటించిన ఆ విజయాన్ని సొంతం చేసుకోవడంతో ప్రస్తుతం విజయ్ సేతుపతి సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ నటిస్తున్న కారణంగా సెంటిమెంట్ వర్కౌట్ అవుతుందని పూరి అభిమానులు మాట్లాడుకుంటున్నారు. కథానుసారంగా ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ నటించబోతున్నారట. ఇప్పటికే టబు ను ముఖ్య పాత్ర కోసం ఎంపిక చేశారు. విజయ్ సేతుపతికి జోడీగా టబు నటించబోతుందనే వార్తలు వచ్చాయి. కానీ తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం విజయ్ సేతుపతికి జోడీగా టబు కనిపించబోవడం లేదు. సినిమాలో ముఖ్య పాత్రను టబు పోషిస్తూ ఉండగా విజయ్ సేతుపతికి జోడీగా రాధిక ఆప్టే నటించబోతుంది. తెలుగులో రాధిక ఆప్టే పలు సినిమాల్లో నటించింది. ఈ మధ్య కాలంలో బాలీవుడ్ కే పరిమితం అయిన టబు సుదీర్ఘ కాలం తర్వాత తెలుగు సినిమాలో నటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. విజయ్ సేతుపతికి జోడీగా రాధిక ఆప్టే దాదాపుగా కన్ఫర్మ్ అయిందనే వార్తలు వస్తున్నాయి. పూరి జగన్నాథ్ సినిమా అంటే హీరోయిన్స్‌కి మినిమం ప్రాముఖ్యగా ఉంటుంది. కనుక ఈ సినిమాలో కచ్చితంగా ఆమె పాత్రకు మంచి ప్రాముఖ్యత ఉంటుందనే నమ్మకంను కొందరు వ్యక్తం చేస్తున్నారు. రాధిక ఆప్టే ఈ మధ్య కాలంలో సినిమాల కంటే వివాదాలతో ఎక్కువ వార్తల్లో నిలిచింది. ఈ సినిమాతో మరోసారి సౌత్‌లో రాధిక బిజీ అయ్యేనా చూడాలి. పూరి జగన్నాథ్‌కు ఈ సినిమా విజయం అత్యంత కీలకం. పూర్వ వైభవం దక్కించుకోవాలని తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్న పూరి జగన్నాథ్‌కు ఈ సినిమా హిట్ అయ్యేనా చూడాలి. ఇద్దరు హీరోయిన్స్‌తో ఒక విభిన్నమైన కాన్సెప్ట్‌తో ఈ సినిమాను ఆయన రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. సినిమా గురించి ఇప్పటి వరకు ఎన్నో పుకార్లు షికార్లు చేశాయి, కొత్తగా పుకార్లు పుట్టుకు వస్తున్నాయి. కానీ ఇప్పటి వరకు మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. ఈ సినిమా విజయం సాధిస్తే టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోలు మరోసారి పూరి జగన్నాథ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. టబు, రాధిక తెలుగు సినిమా ఇండస్ట్రీలో రీ ఎంట్రీ ఇవ్వబోతున్న నేపథ్యంలో వారికి కూడా ఈ సినిమా విజయం కీలకం.

# రౌడీ కింగ్‌డమ్‌పై ఆ వార్తల్లో నిజమెంత!


: రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్టలతో బిజీ బిజీగా గడిపేస్తున్నారు. ఓ పక్క పర్సనల్ లైఫని ఎంజాయ్ చేస్తూనే వరుసగా సినిమాలని లైన్‌లో పెట్టేస్తూ చకచక పూర్తి చేస్తున్నాడు. 'ఖుషి' తరువాత విజయ్ దేవరకొండ నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ డ్రామా 'కింగ్‌డమ్'. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ అత్యంత భారీ స్థాయిలో ఈ ప్రాజెక్ట్‌ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ చివరి దశకు చేరుకుంది. గోపీచంద్ కోసం మరో ఇద్దరు క్యూలోనా! ఇటీవల విడుదల చేసిన ఈ మూవీ టీజర్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. విజయ్ దేవరకొండ మేకోవర్, అతని క్యారెక్టరైజేషన్ సరికొత్తగా ఉండటం, 'జెర్సీ' వంటి బ్లాక్ బస్టర్ హిట్ తరువాత దర్శకుడు గౌతమ్ తిన్ననూరి ఈ సినిమా చేస్తుండటం, విజయ్‌తో కలిసి తొలిసారి వర్క్ చేస్తుడటంతో ఈ ప్రాజెక్ట్ హిట్ టాపిక్‌గా మారింది. హైదరాబాద్, విశాఖపట్నం, కేరళ, శ్రీలంక తదితర ప్రదేశాల్లో షూటింగ్ జరుపుకున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ప్రస్తుతం జరుగుతున్నాయి. మే 30న పాన్ ఇండియా మూవీగా వైరల్డ్ వైడ్‌గా రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. అయితే తాజాగా ఈ రిలీజ్ డేట్‌పై ఓ వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతూ రౌడీ ఫ్యాన్స్‌ని కలవరపెడుతోంది. ముందుగా ప్రకటించిన డేట్‌న ఈ మూవీ రిలీజ్ అయ్యే అవకాశం లేదని, ఆ డేట్ మారే అవకాశం ఉందని తాజాగా వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో చాలా కాలంగా రౌడీ సినిమా కోసం ఎదురు చూస్తున్న రౌడీ ఫ్యాన్స్ తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారట. మరి ఈ వార్తల్లో నిజమెంత అన్నది తెలియాలంటే నిర్మాత సూర్యదేవర నగావంశీ క్లారిటీ ఇవ్వాల్సిందే. ఇదిలా ఉంటే విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్'తో పాటు మరో రెండు క్రేజీ ప్రాజెక్టలలో నటిస్తున్నాడు. ఇందులో 'టాక్సీవాలా', 'శ్యామ్ సింగరాయ్' చిత్రాల ఫేమ్ రాహుల్ సంకీర్త్యన్ డైరెక్షన్‌లో ఓ పీరియాడిక్ యాక్షన్ డ్రామా చేస్తున్నాడు. దీనితో పాటు రవికాంత్ పేరేపు డైరెక్షన్‌లోనూ ఓ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌ని 'రౌడీ జనార్ధన్' పేరుతో రూపొందించనుండగా, దిల్‌రాజు నిర్మించబోతున్నారు.






# ఆడిషన్ లో అది దొరకడమే గొప్ప!

నటీనటులను ఎవరైనా సరే ఓ సినిమాలోకి తీసుకోవాలంటే వారిని ఆడిషన్ చేయడం కామన్. డైరెక్టర్ రాసుకున్న పాత్రలో సదరు నటీనటులు ఎలా పెర్ఫార్మ్ చేస్తున్నారు? ఆ పాత్ర ఎవరికి అప్పచెప్తే బాగా చేయగలరు అనే విషయాలు ఆడిషన్ చేస్తేనే తెలుస్తోంది. హీరోలు, హీరోయిన్లు, కీలక నటీనటులకు కూడా చాలా సందర్భాల్లో ఆడిషన్ ఉంటుంది. ఎంతోమంది డైరెక్టర్లు ఇప్పటికీ ఆ విధానాన్నే ఫాలో అవుతూ ఉంటారు. స్టార్ హీరోలకు సైతం కొన్నిసార్లు ఆడిషన్స్ తప్పవు. ఆడిషన్ చేయడం వల్ల సదరు యాక్టర్ మీద ముందే డైరెక్టర్ కు ఓ క్లారిటీ వచ్చేస్తుంది. అయితే ఆడిషన్స్ ఇవ్వడమంటే మాటలు కాదు. అక్కడ ఎంతోమంది ఉంటారు. దానికి తోడు కొత్త వాళ్లైతే అక్కడ చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆడిషన్ కు వెళ్లిన కొత్తవారికి అక్కడ కనీస సౌకర్యాలు కూడా ఉండవు. కూర్చోడానికి ఏమీ ఉండదు, తాగడానికి నీళ్లుండవు, ఇలా చాలానే ఇబ్బందులుంటాయి. ఇదిలా ఉంటే సంగీత్ శోభన్ రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆడిషన్స్ లో ఉండే ఇబ్బందుల్ని చెప్పాడు. తాను మ్యాడ్ సినిమాలో నటించినప్పుడు బాగా చేశావన్నారని, కానీ మ్యాడ్ స్క్వేర్ సినిమా తర్వాత తనని సడెన్ గా నెపో కిడ్ అంటున్నారని చెప్పాడు. సడెన్ గా తాను నెపో కిడ్ ఎలా అయ్యానో అర్థం కావడం లేదని, నెపో కిడ్ అయినంత మాత్రాన తానేం ఈజీగా ఇండస్ట్రీలోకి రాలేదని, తాను కూడా అందరిలానే ఆడిషన్స్ ఇచ్చానని, కాకపోతే తన తండ్రి నిర్మాత అవడం వల్ల ఆయన పేరు చెప్తే కుర్చీ వేసి, వాటర్ ఇచ్చేవారని, ఆడిషన్ లో అది దొరకడమే చాలా అదృష్టమని.. ఆడిషన్స్ అలానే జరుగుతాయని సంగీత్ శోభన్ చెప్పుకొచ్చాడు. అలా అని ఎప్పుడూ తన తండ్రి పేరుని వాడుకోలేదని, తండ్రి పేరు వాడుకున్నా చివరికి టాలెంట్ ఉంటేనే కదా అనుకుని ఎప్పుడూ ఆయన పేరుని ఉపయోగించుకోలేదని చెప్పాడు సంగీత్. తన తండ్రి నుంచి సినిమా వచ్చింది ఎప్పుడో 2006లో. కానీ ఇప్పుడు తాను హీరో గా మారితే నెపోటిజం ఎలా అవుతుందో తనకు అర్థం కావడం లేదని, ఇండస్ట్రీలోకి వచ్చినప్పుడు తన అన్నయ్య సంతోష్ శోభన్ కూడా ఎన్నో ఇబ్బందులు పడ్డాడని, అన్నతో పోలిస్తే తన కష్టం కాస్త తక్కువేనని సంగీత్ తెలిపాడు.



# మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు

ఏలూరు,ఏప్రిల్15: జిల్లాల్లో ఈ వేసవిలో ఎక్కడా కూడా తాగునీటి ఇబ్బంది అనే మాట లేకుండా చర్యలకు ఉపక్రమించారు. మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైతే ప్రత్యేక మోటర్లు ద్వారా నీటిని చెరువుల్లోకి మళ్లించాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో తహశీల్దార్లు ప్రజల దాహార్తి తీర్చడానికి ప్రత్యేక చలివేంద్రాలు నెలకొల్పాలని కలెక్టర్ ఆదేశించారు. వేసవిలో సాధ్యమైనంత వరకు ప్రజలు సుదూర ప్రయాణాలను ఉదయం వేళల్లో, లేదా సాయంత్రం వేళల్లో మాత్రమే చేయాలి తప్ప మండు వేసవిలో ప్రయాణాలు చేయవద్దని సూచించారు. జిల్లాలో రబీ పంట చేతికొచ్చిన దృష్ట్యా రైతులకు పూర్తిస్థాయిలో గిట్టుబాటు ధర కల్పించడానికి కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. అగ్నిమాపక యంత్రాలు పూర్తి కండీష



# "నేటి బాలలే రేపటి భావి భారత సమాజ నిర్మాణ సారథులు"

పీలేరు(విజయ సారథి):జీవీఎస్ విద్యాదీపం ద్వారా నడపబడుతున్న ఈవినింగ్ స్టడీ సెంటర్స్ జి వి ఎస్ విద్యా దీపం రామా నాయక్ తండా క్లస్టర్ – 1 సెంటర్ ను గ్రేట్ విజన్ సొసైటీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జి వి ఎస్ బాబు గారు సందర్శించడం జరిగింది. దానముల లో కెల్లా విద్యాదానం గొప్పది అందుకే గ్రేట్ విజన్ సొసైటీ ద్వారా మా వంతు సాయంగా విద్య దానం చేస్తున్నామని ఫౌండర్ డాక్టర్ జి వి ఎస్ బాబు అన్నారు. ఉపాధ్యాయురాలు ప్రసన్నకుమారితో మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో ఉన్న పిల్లలలో ఉన్న సృజనాత్మక శక్తి ని వెలికి తీయడానికి.. గ్రేట్ విజన్ సొసైటీ ద్వారా నిర్వహింపబడుతున్న విద్యా దీపం కార్యక్రమం ప్రధాన పాత్ర పోషిస్తున్నదని ఏ బిడ్డ కూడా నేటి వేగవంతమైన సమాజంలో సెల్ ఫోన్లకు బానిస కాకుండా టీవీలకు అతుక్కుపోకుండా... సాయంకాలం పూట 5:00 నుంచి 7:30 దాకా వారికి గుణాత్మకమైన విద్యను అందించడవే ధ్యేయంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమానికి ఎంతోమంది స్వాగతిస్తూ అభినందిస్తున్నారని...అన్నారు. చిత్రలేఖనంలో ప్రతిభా పాటవాలు చిరంజీవి నీహ,నిహారిక లు ప్రదర్శిస్తున్న చిన్నారులకు కితాబు నిస్తూ... పిల్లలను వారిలో ఉన్న అంతర్గత సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఒక ఉపాధ్యాయురాలుగా తమ వంతు కృషి తాము చేయాలని ప్రసన్నకుమారికి సూచన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేట్ విజన్ సొసైటీ కోఆర్డినేటర్ అశోక్ నాయక్ ఉపాధ్యాయుని ప్రసన్నకుమారి భాస్కర్ నాయక్ మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# డబ్బుల కోసం పోలీసుల వేధింపులు

## రౌడీషీటర్ ఆత్మహత్యాయత్నం

పల్నాడు,ఏప్రిల్15: పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో దారుణం చోటు చేసుకుంది. పోలీసుల వేదింపులు తాళలేక రౌడీ షీటర్ ఖాసీ సైదా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఓ కేసులో సత్తెనపల్లి టౌన్ సీఐ బ్రహ్మయ్య, రైటర్ రవీంద్ర మామూళ్లు డిమాండ్ చేశారని రౌడీ షీటర్ ఆరోపించారు. సత్తెనపల్లి మండలం పాకాలపాడు దగ్గర ఆత్మహత్యా యత్నంకు పాల్పడ్డాడు. ప్రస్తుతం బాధితుడు సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనకు సంబంధించి రౌడీ షీటర్, పోలీస్ స్టేషన్ రైటర్ రవీంద్ర మధ్య జరిగిన ఫోన్ సంబాషణ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. బాధితుడు ఖాసీ సైదా వడ్డీకి తెచ్చి డబ్బులు ఇవ్వాలని ఫోన్ లో రైటర్ రవీద్ర డిమాండ్ చేశారు. గతంలో రౌడీ షీటర్ పై నమోదు అయినా ఎస్సీ, ఎస్టీ కేసు కొట్టి వేయాలంటే డబ్బులు ఇవ్వాలని అందులో పేర్కొన్నారు. ఇక, ఈ ఘటనకు సంబంధించి వివాదం చెలరేగడంతో ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. రౌడీ షీటర్ ఖాసీ సైదా చేసిన ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ చేసి సీఐ, స్టేషన్ రైటర్ రవీంద్రపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా ఇలాంటి వసూల్లకు పాల్పడిన తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తేల్చి చెప్పారు.


# రోడ్డుపై చెల్లాచెదరుగా ఎన్నికల సామాగ్రి

నెల్లూరు,ఏప్రిల్15: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో ఎన్నికలకు సంబంధించిన వివిధ పత్రాలు, సామగ్రి రోడ్డుపై కనిపించడంతో కలకలం రేగింది. ఎల్ఆర్పల్లి స్వీట్‌హౌస్ పక్క వీధిలో ఎన్నికలకు ఉపయోగించే ఓటర్ స్లిప్స్, ఛాలెంజ్ ఓటర్స్ రిసిప్ట్ బుక్, అకౌంట్స్ ఆఫ్ ఓటర్ రికార్డర్ పేపర్ సీల్, రాజముద్ర, స్టాంపులు, పోలింగ్ ఏజెంట్ ఫారం 14ఎ తదితర పత్రాలు, సామగ్రి సోమవారం కనిపించాయి. ఇవన్నీ 2019 నాటివి కావడం గమనార్హం. రెవెన్యూ అధికారులు వాటిని సేకరించి తరలించారు. పోలింగ్ ఏజెంట్లు– ఉపయోగించే సామగ్రి ఇవని.. పత్రాలు, స్టాంపులు పరిశీలిస్తున్నామని ఆత్మకూరు ఆర్డీవో పావని తెలిపారు.

# నేడు సంఘసంస్కర్త వీరేశలింగం పంతులు జయంతి

## వితంతు పునర్వివాహం కోసం పోరాడిన మహానుభావుడు

రాజమండ్రి,ఏప్రిల్15(ఆర్ఎన్ఎ): కందుకూరి వీరేశలింగం పంతులు ఎన్నో సామాజిక రుగ్మతలను నిలదీశారు. వాటిని అడ్డుకున్నారు. ప్రజల్లో ఉన్న మూఢాచారాలను నిలదీసారు. తనవంతుగా సంస్కరణలతో ముందుకు సాగారు.



వింతతు వివాహాలను ప్రోత్సహించి సమజాంలో ఆడపిల్లలకు రోణగా నిలిచారు. వీరేశలింగం పంతులు 1848 ఏప్రిల్ 16 న రాజమండ్రిలో పున్నమ్మ, సుబ్బారాయుడు దంపతులకు జన్మించారు. వీరి పూర్వీకులు ఇప్పటి ప్రకాశం జిల్లా లోని కందుకూరు గ్రామం నుండి రాజమండ్రికి వలస వెళ్ళడం వలన వారికి ఈ ఇంటి పేరు స్థిరపడిపోయింది. ఆయన సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి. సాహితీ వ్యాసారంగంలో ఎక్కువగా కృషి చేసాడు. తెలుగు జాతికి నవయుగ వైతాళికుడుగా ప్రసిద్ధి. వీరేశలింగం స్త్రీవిద్యకై ఉద్యమించి, ప్రచారం చెయ్యడమే కాక, బాలికల కొరకు పాఠశాలను ప్రారంభించాడు. మగపిల్లలతో ఆడపిల్లలు కలిసి చదువుకునే సహ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాడు కూడా. అంటరాని కులాలకు చెందిన పిల్లలను కూడా చేర్చుకుని మిగతా పిల్లలతో కలిపి కూర్చోబెట్టేవాడు. వారికి ఉచితంగా చదువు చెప్పడంతో పాటు పుస్తకాలు, పలకా బలపాలు కొనిచ్చేవాడు. అప్పటి సమాజంలో బాల్యంలోనే ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేసేవారు. కాపురాలకు పోకముందే భర్తలు చనిపోయి, వితంతువులై, అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే వారు. దీనిని రూపుమాపేందుకు వితంతు పునర్వివాహాలు జరిపించాలని ప్రచారం చేయటమే కాకుండా ఎన్ని కష్టాలెదురైన ఆచరణలో పెట్టాడు. వీరేశలింగానికి నాలుగేళ్ళ వయసులో తండ్రి చనిపోయాడు. పెదతండ్రి, నాయనమ్మల పెంపకంలో అల్లారుముద్దుగా పెరిగాడు. ఐదో యేట బడిలో చేరి, బాలరామాయణం, ఆంధ్ర నామ సంగ్రహం, అమరం, రుక్మిణీ కళ్యాణం, సుమతీ శతకం, కృష్ణ శతకం మొదలైనవి నేర్చుకున్నాడు. పన్నెండో యేట రాజమండ్రి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు చదువులో చేరాడు. చిన్నప్పటినుండి, అన్ని తరగతులలోనూ, ప్రథమ శ్రేణిలోనే ఉండేవాడు. తన పదమూడో యేట బాపమ్మ (కందుకూరి రాజ్యలక్ష్మమ్మ) అనే ఎనిమిదేళ్ళ అమ్మాయితో బాల్యవివాహ మయింది. పెరిగి పెద్దయ్యాక వీరేశలింగం ఇటువంటి దురాచారాల నిర్మూలనకే కృషి చేసాడు. చదువుకునే రోజుల్లో కేశుబ్ చంద్ర సేన్ రాసిన పుస్తకాలు చదివి ప్రభావితుడయ్యాడు. విగ్రహారాధన, పూజలు మొదలైన వాటి మీద నమ్మకం తగ్గడమే కాక, దయ్యాలు, భూతాలు లేవనే అభిప్రాయానికి వచ్చాడు. ప్రజలకు అది నిరూపించడానికి అర్ధరాత్రి శ్మశానానికి వెళ్ళేవాడు. ఉపాధ్యాయుడిగా పిల్లలకు పాఠాలతో పాటు, సంఘ సంస్కరణ భావాలను బోధించాడు. సమాజంలోని దురాచారాలపై తన భావాలను వ్యాప్తి చెయ్యడానికి 1874 అక్టోబరులో వివేకవర్ధని అనే పత్రికను ప్రారంభించాడు. ఆంధ్ర దేశంలో బ్రహ్మసమాజం స్థాపించాడు. యువజన సంఘాల స్థాపన కూడా వీరేశలింగం తోనే మొదలయింది. సమాజ సేవ కొరకు హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్తిని దానికి ఇచ్చేసాడు. 25 సంవత్సరాల పాటు రాజమండ్రిలో తెలుగు పండితుడిగా పనిచేసి, మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో తెలుగు పండితుడిగా ఐదేళ్ళు పనిచేసాడు. ఆయన 130 కి పైగా గ్రంథాలు వ్రాసాడు. అన్ని గ్రంథాలు వ్రాసిన వారు తెలుగులో అరుదు. రాజశేఖర చరిత్ర అనే నవల, సత్యరాజా పూర్వ దేశయాత్రలు ఆయన రచనలలో ప్రముఖమైనవి. అనేక ఇంగ్లీషు, సంస్కృత గ్రంథాలను తెలుగులోకి అనువదించాడు. బడి పిల్లల కొరకు వాచకాలు వ్రాసాడు. స్వీయ చరిత్ర వ్రాసాడు. ఆంధ్ర కవుల చరిత్రను కూడా ప్రచురించాడు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

## తెలుగు విద్యార్థిని పరిస్థితి విషమం

గుంటూరు,ఏప్రిల్15 అమెరికా టెక్సాస్‌లోని డెంటన్ నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తెలుగు విద్యార్థినిలు తీవ్రంగా గాయపడగా, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన గత శనివారం తెల్లవారుజామున జరిగింది. ఎన్.బోనీ బ్రే స్ట్రీ డబ్ల్యు. యూనివర్శిటీ డ్రైవ్ సమీపంలో ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తుంది. ఆంధప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకు చెందిన దీప్తి వంగవోలు, ఆమె స్నేహితురాలు కలిసి గత శనివారం తెల్లవారుజామున కాలినడకన ఇంటికి చేరుకోబోతుండగా, వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం వారిద్దరినీ ఢీకొట్టింది. వెంటనే ఆ వాహనం డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయాడు. దీప్తి తలకు లోతైన గాయం అయిందని, ఆమెకు శస్త్ర చికిత్స జరుగుతోందని స్థానిక మీడియా తెలిపింది. మరో విద్యార్థిని కూడా తీవ్రంగా గాయపడిందని అయితే ఆమెకు ప్రాణాపాయం లేదని అమెరికా మీడియా నివేదికలు తెలిపాయి. డెంటన్ పోలీసులు ఈ హిట్ అండ్ రన్ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న డ్రైవర్‌ను, ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించడానికి ప్రజల సహాయం కోరుతూ అధికారులు ప్రకటన విడుదల చేశారు.

# చిత్తూరులో పరువు హత్య

## మతాంతర వివాహం చేసుకున్న యువతి మృతి

## కూతురును కుటుంబమే కడతేర్చిందన్న అనుమానం

## ఆ దిశగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు

చిత్తూరు,ఏప్రిల్15: చిత్తూరు నగరంలో దారుణం జరిగింది. మతాంతర వివాహం చేసుకున్న ఓ యువతి పుట్టింట్లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో పరువు హత్యగా పోలీసులు భావిస్తున్నారు. తన భార్యను పుట్టింటి వారికి అప్పగించి.. తిరిగి వచ్చిన మరుసటి రోజే చనిపోయిందని, ఇది పరువు హత్యగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ దిశగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చిత్తూరు పట్టణానికి చెందిన యాస్మిన్ భాను అనే యువతి.. చిత్తూరు జిల్లాలోని పూతలపట్టుకు చెందిన సాయితేజను ప్రేమించింది. ఈ విషయం తెలుసుకున్న ఇరు కుటుంబాలు వారి వివాహానికి ఒప్పుకోలేదు. దీంతో గత ఫిబ్రవరిలో ఇద్దరూ ఇంట్లో నుంచి వెళ్ళిపోయి నెల్లూరులో ప్రేమ వివాహం చేసుకొని అక్కడే నివాసం ఉంటున్నారు. కాగా ఇటీవల యువతి తండ్రికి సీరియస్‌గా ఉందని కుటుంబ సభ్యులు ఆమెకు ఫోన్ చేయడంతో యాస్మిన్ కన్నవారింటికి వచ్చింది. అయితే మారుసటి రోజు యాస్మిన్ అనుమానాస్పదరీతిలో మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు విచారణ చేపట్టగా.. ప్రేమ వివాహం చేసుకొని పరువు తీసావని తండ్రి తిట్టడంతో, మనస్తాపం చెంది రాత్రి తన గదిలో ఉరి వేసుకుందని ఆమె తల్లి పోలీసులకు తెలిపింది. దీంతో పోలీసులు ఆ గదిలో పరిశీలించారు. ఉరి వేసుకున్న ఆనవాళ్ళు ఏమీ లేకపోవడంతో అనుమానించి యాస్మిన్ తల్లిని, సోదరిని అదుపులోకి తీసుకున్నారు. తండ్రితో పాటు పలువురు బంధువులు పరారీలో ఉన్నారు. వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

ఈ కేసును పరువు హత్య కోణంలో దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. అయితే విషయం తెలుసుకున్న భర్త.. తన భార్యను కన్నవారే చంపేసి, మార్చురీలో శవాన్ని చూపించారంటూ తీవ్రంగా విలపించాడు. ఈ ఘటన ఆదివారం జరిగింది.పోలీసుల కథనం ప్రకారం.. చిత్తూరు స్థానిక బాలాజీ నగర్‌కు చెందిన యాస్మిన్‌బాను (26) ఎంబీఏ పూర్తి చేసిందని, బీటెక్ చదివిన సాయితేజ్‌తో కాలేజీ రోజుల్లోనే ఏర్పడిన పరిచయం ప్రేమకు దారితీసిందని, ఈ క్రమంలో వారిద్దరూ వివాహానికి సిద్ధమయ్యారన్నారు. అయితే సాయితేజ ఎస్సీ వర్గానికి చెందిన వాడు కావడంతో ముస్లిం అయిన యాస్మిన్ తల్లిదండ్రులు షౌకత్ అలీ, ముంతాజ్ అంగీకరించలేదన్నారు. దీంతో వారు ఈ ఏడాది ఫిబ్రవరి 9న నెల్లూరులో వివాహం చేసుకున్నారు. అయితే తమ తల్లిదండ్రుల నుంచి ప్రాణహాని ఉందని, తమకు రక్షణ కల్పించాలని అదే నెల 13న తిరుపతి డీఎస్పీని కలిసి కోరారన్నారు. దీంతో పోలీసులు ఇరు కుటుంబాలను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించినట్లు చెప్పారు. కొద్ది రోజుల తర్వాత యాస్మిన్ కుటుంబ సభ్యులు ఫోన్‌లో కుమార్తెతో మాట్లాడటం మొదలుపెట్టారు. తండ్రి షౌకత్ అలీకి ఆరోగ్యం బాగాలేదని, ఒకసారి వచ్చి చూసి వెళ్లాలని యాస్మిన్‌ను పదేపదే కోరడంతో ఆదివారం ఉదయం సాయితేజ తన భార్యను తీసుకువచ్చి యాస్మిన్ కన్నవారింట్లో దించి వెళ్లిపోయాడు. ఆ తర్వాత కాసేపటికే సాయితేజ తన భార్యకు ఫోన్ చేస్తే కలవలేదు. దీంతో అనుమానం వచ్చి నేరుగా వారింటికి వెళ్లగా.. యాస్మిన్ ఇంట్లో లేదని, ఆత్మహత్య చేసుకోవడంతో ప్రభుత్వాసుపత్రి మార్చురీలో ఉందని సమాధానం చెప్పడంతో.. ఆసుపత్రికి వెళ్లి భార్య మృత దేహాన్ని చూసి బోరున విలపించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నిర్దోషి అయితే కాకాణి ఎందుకు పారిపోయినట్లు?

## మెహిల్ ఛోక్సీని మించిన మోసగాడు కాకాణి

## మండిపడ్డ మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్




నెల్లూరు,ఏప్రిల్15 మాజీ మంత్రి కాకణి గోవర్ధన్ రెడ్డి మోసాలకు వ్యతిరేకంగా పోరాడిన తనపై అక్రమ కేసులు పెట్టించారని మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. తాను నిర్థోషినని చెప్పుకునే కాకణి నెల్లూరు నుంచి ఎందుకు పారిపోయారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రశ్నించారు. కరోనా ఆనందయ్య మందు కేసులో మంగళవారం నెల్లూరు రైల్వే కోర్టుకు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హాజరయ్యారు. నర్మదా రెడ్డి ఆనందయ్య మందును ఆన్‌లైన్లో అమ్మకాలు పెట్టారని చెప్పారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కాకణి లాంటి పనికిమాలిన వ్యక్తులను మంత్రులుగా, జిల్లా అధ్యక్షుడిగా జగన్ చేశారని మండిపడ్డారు. వైఎస్ భారతి గురించి మాట్లాడిన టీడీపీ నాయకులను పార్టీ నుంచి తీసేసిన నేత చంద్రబాబు అని చెప్పారు. వల్లభనేని వంశీ, కాకణి లాంటి నేతలు ఇళ్లల్లో ఆడవాళ్లను తిడితే జగన్ అసెంబ్లీలో నవ్వుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెహుల్ చొక్సీ పంజాబ్ నేషనల్ బ్యాంక్ మోసగాడు, బాంబు బ్లాస్టింగ్ కేసులో ఉన్నా వారిని సైతం పోలీసులు పట్టుకున్నారని.. కానీ కాకణి మాత్రం పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్నారంటే అంతకుమించిన ఘనుడు కాకణి అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కాకణి తన మీద 17 కేసులు పెట్టించారని అన్నారు. తాను కాకణిపై చేస్తున్న విమర్శలకు తనను, తన తల్లిదండ్రులను సైతం అసభ్యంగా తిట్టారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను కాకాని తిట్టించిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే భాషా, ఎమ్మెల్సీలను ఇలానే తిట్టిస్తాను బరిస్తారా అని ప్రశ్నించారు. పట్టపగలు అనుమతులు లేకుండా క్వాడ్జిని కాకణి దోచుకున్నారని ఆరోపించారు. రౌడీలు, హిజ్రాలను పంపి తనను బద్నామ్ చేయాలని చూశారని అన్నారు. అలాంటి వ్యక్తిని జిల్లా అధ్యక్షుడిగా పెట్టిన వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆలోచించాలని అన్నారు. తప్పుచేసిన కాకణి పోలీసులకు దొరకకుండా పారిపోయి తిరుగుతున్నారని ఆరోపించారు. మీడియా ముందు మాట్లాడే వైసీపీ నేతలు.. కాకణి తప్పు చేయకపోతే పోలీసులకు అప్పగించాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సవాల్ విసిరారు. కాకణి చేసిన పాపాలకు తానే అనుభవిస్తున్నాడని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. తన మీద కాకణి తప్పుడు కేసులు పెడితే పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు సహకరించానని తెలిపారు. కాకాణి, వంశీ వంటి నేతలను జగన్ అదుపు చేయలేదని.. అందుకే వైసీపీ 11 సీట్లకు మాత్రమే పరిమితమైందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. 61వేల టన్నుల క్వార్ట్జ్ అక్రమంగా తవ్వేశారని 2003లోనే మైనింగ్ అధికారులు ఫిర్యాదు చేశారని.. అప్పట్లో పోలీసులు పట్టించుకోలేదన్నారు. నేదురుమల్లి, ఆనం బ్రదర్స్‌తో తాను ధీటు–గా పోరాడానని గుర్తుచేశారు. ఎన్నడూ లేని విధంగా కాకాణి తనపై 17 అక్రమ కేసులు పెట్టించారని మండిపడ్డారు. తాను ధీటు–గా ఎదుర్కొన్నానని..కాకాణిలా పారిపోలేదని.. పోలీసులకు సహకరించానని తెలిపారు. వైసీపీ నేతలు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హెలికాప్టర్ విడంఒ షీల్డ్‌కు క్రాక్

## విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

అమరావతి,ఏప్రిల్15: శ్రీ సత్యసాయి జిల్లాలోని రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి సమీపంలో మాజీ ముఖ్యమంత్రి, వైస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రయాణించిన హెలికాప్టర్ విండో షీల్డ్ కు ఎయిర్ క్రాక్ ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ సంఘటనపై మరిన్నీ వివరాలు తెలియజేయాలని పైలెట్, కోపైలెట్ కు నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. దీనికి సంబంధించి 16న విచారణకు హాజరు కావాలని చెప్పినట్లు తెలుస్తుంది. రెండు రోజుల క్రితం నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. అయితే, రామగిరిలోని పాపిరెడ్డిపల్లిలో టీడీపీ నేతల దాడుల్లో మరణించిన వైసీపీ కార్యకర్త లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించడానికి బెంగళూరు నుంచి ప్రత్యేక హెలీకాప్టర్ లో వైఎస్ జగన్ రామగిరి వెళ్లారు. లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించిన తర్వాత తిరుగు ప్రయాణంలో జగన్ హెలికాప్టర్ లో సాంకేతిక సమస్య ఏర్పడింది. దీంతో రోడ్డు మార్గంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ కారులో తిరిగి వెళ్లి పోయారు.

## మున్సిపల్ అధికారులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం.

:ఆర్.అండ్.బి అతిథి గృహంలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం.:

సెంట్రల్ పార్కుతో పాటు ఆక్రమిత స్థలాల్లో కంచెలు వేయండి.

:అక్రమ కట్టడాలు గుర్తించి. చర్యలు చేపట్టండి.:

వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్య రాకూడదని ఎమ్మెల్యే ఆదేశం



# నెల రోజులు టైం.. మున్సిపల్ స్థలాల ఆక్రమణలపై చర్యలు తీసుకోండి

అనంతపురం(విజయ సారధి):సరిగ్గా నెల రోజుల్లోపు మున్సిపల్ స్థలాలు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని..ఎక్కడికక్కడ కంచెలు ఏర్పాటు చేయాలని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఆయన అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ బాలస్వామితోపాటు ప్రజారోగ్య, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు. ముఖ్యంగా నగరంలోని సమస్యల గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి చర్చించారు. ఇందులో మున్సిపల్ స్థలాలు ఆక్రమణపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అధికారులు కచ్చితంగా వీటిపై స్పందిస్తామని చెప్పగా ఎమ్మెల్యే దగ్గుపాటి వారించి కచ్చితంగా నెలరోజుల లోపల వీటిపై చర్యలు తీసుకోవాలన్నారు. సెంట్రల్ పార్క్ తో పాటు ఆక్రమిత స్థలాల్లో కంచెలువేయాలని ఆయన ఆదేశించారు. ఆ తర్వాత ఒక్క ఫిర్యాదు కూడా ఇందుకు సంబంధించి రాకూడదన్నారు. అలాగే ఖాళీ స్థలాల్లో చెత్తాచెదారం ఎక్కువగా వేస్తున్నారని ఇలాంటి ఫిర్యాదులు కూడా ఎక్కువగా వస్తున్నాయన్నారు. వీటిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త సేకరించే వాహనాలు కొన్ని కాలనీలకు వెళ్లడం లేదని దీని వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ అన్ని కాలనీలకు వాహనాలు వెళ్లేలా చూడాలన్నారు. అక్రమ కట్టడాల విషయంపై ఇటీవల పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయని.. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎక్కడెక్కడ అక్రమ కట్టడాలు ఉన్నాయన్నది వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు గుర్తించిన వెంటనే వాటి పరిష్కారం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు ఉండాలన్నారు. ఎక్కడా తాగునీటి సమస్య రాకూడదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు ఎస్ ఈ చంద్రశేఖర్, ఈఈ షాకీర్, నరసింహులు, టౌన్ ప్లానింగ్ అధికారులు శిరీష, మంజులమ్మ, ఎమ్ హెచ్ వో విష్ణుమూర్తి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు ఫైర్ కేంద్రం లో అగ్నిమాపక వారోత్సవాలు



కాకినాడ(విజయ సారథి): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రం అగ్నిమాపక వారోత్సవాలు ఈనెల 14వ తేదీ నుండి 20 తేది వరకు నిర్వహించడం జరుగుతుందని ప్రత్తిపాడు ఇంచార్జ్ అగ్రిమాపక శాఖ అధికారి ఎం.జీ. రత్నం రాజు తెలిపారు. ఈ అగ్నిమాపక కేంద్రం పరిధిలోని కిర్లంపూడి ,ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంకవరం, రౌతులపూడి, రాజవొమ్మంగి మండలాలు పరిధిలో గ్రామాల్లో అగ్నిమాపక వారోత్సవాలను పత్తిపాడు సర్పంచ్ గుడాల విజయలక్ష్మిజండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక వారోత్సవాల ను పురస్కరించుకొని వారు మాట్లాడుతూ విద్యుత్ వైర్ల వద్ద షార్ట్ సర్క్యూట్ లేకుండా చూడటం, గ్యాస్ పొయ్యి వాడకాలపై మహిళలకు అవగాహన కల్పించడం, పిల్లలను వంటగదికి వెళ్లకుండా చూడటం పెద్దలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం, గ్యాస్ సిలిండర్ వద్ద రెండో సిలిండర్ లేకుండా చేయడం, గ్యాస్ సిలిండర్ రెగ్యులర్ ఎప్పటికప్పుడు ఆఫ్ చేయడం వంటివి చేసినప్పుడు కొంత వరకు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మాన్ పుల్లా సత్యనారాయణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ ప్రతి ఒక్క వ్యాపారస్తులు తప్పక తీసుకోవాలి



.శ్రీకాకుళం(విజయ సారథి):గ్రేటర్ విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ ను మర్యాదపూర్వకంగా కాయు అంజిబాబు గ్రామీణ వికాస్ మండల్ , ఇండియా ట్రైనింగ్ పార్ట్నర్ స్టేట్ కోఆర్డినేటర్ అయినా జి అరుణ్ కుమార్ కలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ విశాఖ ప్రతి ఒక్క వ్యాపారస్తులకు అవగాహన కల్పిస్తూ శిక్షణ తీసుకోవడానికి స్థానిక ప్రతినిధులు వెళుతున్నారని ఈ సందర్భంగా ప్రతి ఒక్క వుడ్ కంట్రోలర్ తో ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించవలసిందిగా కోరారు జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ అన్ని విధాలుగా సహకరిస్తానని ఫుడ్ కంట్రోలర్ కి ఫుడ్ ఆఫీసర్స్ కి తెలియచేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి జిల్లా కార్యదర్శి పద్మజా, శ్రీనివాస రావు, కేసారం అప్పలరాజు, అమరావతి, భవాని పాల్గొన్నారు.

# వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి

## జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్.

నంద్యాల(విజయ సారథి):జిల్లాలో వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రవేశపెట్టిన ఉల్లాస పథకాన్ని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని డిఆర్ఓ ఛాంబర్ లో ఉల్లాస్ కార్యక్రమంపై జిల్లా స్థాయి కమిటీ కన్వర్జెన్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ మొదటి విడతలో 26,785 మంది వయోజన నిరక్షరాస్యులలో 23,861 మంది అక్షరాసులుగా తీర్చిదిద్ది.. పరీక్షలు నిర్వహించగా 23,224 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. రెండవ విడతలో 30,443 వయోజన నిరక్షరాస్యులను అక్షరాలను అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు లక్ష్యాన్ని నిర్దేశించారన్నారు. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో స్వయం స్వయం సహాయక సంఘాల పరిధిలోని వయోజనులను అక్షరాసులుగా చేసేందుకు విద్యనభ్యసించిన గ్రూప్ లీడర్లను గుర్తించి నియమించాలని డిఆర్డిఏ పిడిని సూచించారు.వయోజన విద్య ఉపసంచాలకులు చంద్ర శేఖర్ రెడ్డి



మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం కింద స్వయం సహాయక బృందం (ఎస్.హెచ్.జి) సభ్యులు, వంట సహాయకులు, వాచ్మెన్, ప్రభుత్వ సహాయక పాఠశాలలు, అంగన్వాడీ సహాయకులు/ ఆయాలు మరియు ఎన్ఆర్ఈజిఎస్ కార్మికులలో క్రియాత్మక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత సాధించడంపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. కొన్నిచోట్ల మహిళలు సంతకం పెట్టలేని పరిస్థితి ఆయా సంఘాల్లో ఉందని.సంబంధిత వ్యక్తులు సంతకం పెట్టేలా, చదవగలిగేలా విద్యను బోధించాలని తెలిపారు. రెండవ విడత ఉల్లాస్ కార్యక్రమం కింద ఈనెల 16వ తేదీ నుంచి ఆరు రోజులపాటు సర్వే మొదలు పెట్టి నిరక్షరాస్యులను గుర్తించాల్సి ఉందని, సర్వే చేపట్టడంపై దృష్టి పెట్టాలన్నారు. మే 5వ తేదీ నుంచి సెప్టెంబర్ వరకు అక్షరాస్యత నేర్పించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం ఐదు నెలల పాటు 200 గంటల వ్యవధిలో రోజుకు 2 గంటల పాటు అమలు అయ్యేలా రూపొందించబడిందన్నారు. అంగన్ వాడి కేంద్రాలు, కమ్యూనిటీ సెంటర్లను సాయంత్రం రెండు గంటల పాటు అక్షరాస్యత కేంద్రాల కోసం వినియోగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని సజావుగా, విజయవంతంగా అమలు చేయాలని ఆయా శాఖల అధికారులను డిఆర్ఓ ఆదేశించారు.××ఈ సమావేశంలో డీఆర్డీఏ పిడి శ్రీధర్ రెడ్డి, డిపిఓ జమిఉల్లా, డిఎల్డిఓ శివారెడ్డి, మెప్మా మేనేజర్ రాములు, డీఈఓ జనార్దన్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బ్యాంకుల్లో నాలుగు రకాల ఋణాలు

శిరివెళ్ల(విజయ సారథి): మండలంలో మంగళవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ,"సొసైటీ ఫర్ రూరల్ ఎకో డెవలప్మెంట్" వారి ఆధ్వర్యంలో ,డిపాజిటర్ల విద్య అవగాహన ఫండ్స్ స్కీం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఏపీఎం రాజశేఖర్ రెడ్డి ,కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ సంజీవ్ ,రిసోర్స్ పర్సన్స్ కొమ్ము పాలెం శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక ,అక్షరాస్యత ,వ్యాపార వ్యవస్థాపకులకు, స్వయం సహాయక సంఘాలకు, మరిజిన్ మరియు సెక్యూరిటీ నిబంధనలు పొదుపు ఖాతాలపై ,కేవైసీ నిబంధనలు, స్వచ్ఛంద పొదుపు, క్రమం తప్పకుండా తిరిగి చెల్లింపు మరియు ఖాతాలు వివరాలు, సక్రమ పొదుపు మరియు సాధారణ అంతర్గత రుణాలు, డిపాజిటర్స్ మరిచిపోయిన ఖాతాలు అనే అంశాల పైన వివరించారు. రిసోర్స్ పర్సన్ మాట్లాడుతూ , బ్యాంకు సాధారణంగా నాలుగు రకాల ఋణాలు అందిస్తాయి. దీర్ఘకాలికఋణం ,స్వల్పకలి ఋణం, క్రికెట్ లైన్స్ ,ప్రత్యాయం ఫైనాన్సింగ్. అలాగే బ్యాంకులు వివిధ కేటగిరీలో లోన్స్ ఇస్తాయి. ఏపీఎం రాజశేఖర్ రెడ్డి, బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ సంజీవ్, మాట్లాడుతూ పొదుపు దాన్ని ఆవశ్యకత, ప్రాధాన్యత ,అవసరం, అనవసరం ,ఇన్సూరెన్స్, రెన్యువల్ అనే అంశాల మీద మాట్లాడారు. రిసోర్స్ పర్సన్స్ కొమ్ము పాలెం శ్రీనివాస్ ,వెంకటేష్ మాట్లాడుతూ వ్యవసాయ ఋణాలు వ్యవసాయం భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నముక .దేశవ్యాప్తంగా రైతులకు వివిధ రకాల వ్యవసాయ సంబంధ ఋణాలను బ్యాంకులో అందిస్తాయి .పంట ఋణాలు, ట్రాక్టర్ వంటి వ్యవసాయ యంత్రాలు, వ్యవసాయ భూమి కొనుగోలు, స్టోరేజి గోడౌన్ నిర్మాణం, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ కు బ్యాంకులు ఋణాలు అందిస్తాయి .నా బార్డ్ వారు అందించే కిసాన్ క్రెడిట్ కార్డు వంటి స్కీముల ద్వారా రైతులకు బ్యాంకులకు ద్వారా వ్యవసాయ ఋణాలు అందిస్తుంది. ఎడ్యుకేషన్




లోన్స్:- దేశ విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి విద్యార్థులకు బ్యాంకులు విద్యా ఋణాలను అందిస్తాయి. విద్యా ఋణం పొందడానికి విద్యార్థులు సంబంధిత విద్యా సంస్థల నుండి ప్రవేశ ఆఫర్ కలిగి ఉండాలి. దేశంలో చదవడానికి సగటు రూ 10 లక్షలు ,విదేశాలలో అయితే రూ , 20 లక్షలు బ్యాంకులో ఋణాలు మంజూరు చేస్తాయి. 4 లక్షల వరకు అయితే తల్లిదండ్రులు ఉమ్మడి ఋణ గ్రహీతలుగా ఉండాలి .అంతకు మించిన ఋణానికి హామీ, సెక్యూరిటీ ఇవ్వవలసిన ఉంటుంది. బ్యాంకు మూల రేటు బట్టి సాధారణ వడ్డీ చెల్లించాలి. తిరిగి చెల్లించే కాలం పరిమితి, ఋణ మొత్తంను బట్టి 10 -15 సంవత్సరాల మధ్య ఉంటుంది. కోర్సు పూర్తయిన 6 నెలల నుండి 2 సంవత్సరాల మధ్య ఋణం చెల్లింపు మొదలవుతుంది. ఈ మధ్యకాలంలో వడ్డీ చెల్లిస్తే కొన్ని బ్యాంకులు రాయితీలు ఇస్తాయి. గృహ ఋణాలు : --ఇంటి నిర్మాణం, గృహ పునర్ని నిర్మాణం, ఇంటి విస్తరణ, భూమి కొనుగోలు వంటి గృహ సంబంధిత అవసరాల కోసం గృహ ఋణాలను బ్యాంకులు అందిస్తాయి. గృహ ఋణాలు సర్దుబాటు లేదా స్థిర వడ్డీ రేట్లు మరియు చెల్లింపు నిబంధనలు కలిగి ఉంటాయి . క్రెడిట్ కార్డు లోన్స్,నగదు రహిత లావాదేవీలను క్రెడిట్ కార్డు ద్వారా నిర్వహించడానికి కార్డు ఇచ్చిన బ్యాంకు నుండి ఋణాలు పొందవలసి ఉ ంటుంది. స్థోమతను బట్టి క్రెడిట్ లిమిట్ ను బ్యాంకులు మంజూరు చేస్తాయి. వడ్డీ కూడా చెల్లించవలసి ఉంటుంది. ఖాతాదారులు బ్యాంకులు ఇచ్చే ఋణాలను ఉపయోగించుకోవాలని విద్య అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకోవాలి తెలిపారు.



# తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేట లో డొక్కా సీతమ్మ క్యాంటీన్

.జగ్గంపేట(విజయ సారథి):కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరై పేదలకు స్వయంగా అన్నం వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారు ఆధ్వర్యంలో ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారని,ప్రతివారం పేదలు, ఇతర ప్రాంతాల నుంచి జగ్గంపేట పని మీద వచ్చే వారు ఇక్కడ అన్నం స్వీకరించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో నాగుమల్లి మణికంఠ రాజనాల శ్రీను, మాదారపు వీరబాబు,సూరపురెడ్డి నరేష్,కురుమళ్ళ నాగేశ్వరావు, సత్తి సోమరాజు, గంధం శ్రీనివాస్,డ్రిల్ మాస్టారు,కనకరాజు, సతీష్ ఇతరులు పాల్గొన్నారు

## "వరల్డ్ నాలెడ్జ్ డే" బాబాసాహెబ్ డాక్టర్ "బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు"

చిత్తూరు(విజయ సారథి):చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యం లో బాబా సాహెబ్ 134 జయంతి వేడుకలు అతి వైభవంగా జరిగాయి. చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ చే నడప బడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ అధ్యక్షతన సంస్థ కార్య నిర్వాహక సభ్యులు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి వి ఎస్ బాబు, కవిత రాణి పట్నం గిరిజమ్మాల్ కృష్ణ చరన్, ఆంగ్ల మాధ్యమ పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయుని బృందం బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన గావించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ మంగళవారం మనమంతా ఇంత సంతోషంగా అన్ని రకాల హక్కులు అనుభవిస్తూ జీవిస్తున్నామంటే అందుకు ఆద్యులు అంబేద్కర్ గారే...శ్రీ ఆయన ఆశయాలను మనము ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. మంగళవారం సంస్థ నడుస్తున్నది పే బ్యాక్ టు ద సొసైటీ అనే బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో సంస్థ నడుస్తున్నదని తెలియజేశారు. అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జి వి ఎస్ బాబు మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి విశ్వరత్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 64 శాస్త్రములలో ప్రావీణ్యం పొంది. కొలంబియా యూనివర్సిటీ నుంచి మొట్టమొదట డాక్టరేట్ సాధించిన విదేశీయుడు."రూపి అండ్ ఇట్స్ అరిజిన్" రాసి రిజర్వు బ్యాంకు స్థాపనకు శ్రీకారం చుట్టాడు. "డాక్టర్ ఆల్ సైన్స్" అనే డిగ్రీ ని సాధించిన 8 మందిలో ఈయన అగ్రగన్యుడు. జనరల్ సెక్రటరీ కవిత రాణి మాట్లాడుతూ.. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ..అనే కార్యక్రమంలో సమాజ సేవ కోసం పనిచేస్తున్నానని అన్నారు చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పిల్లలకు మహిళలకు మరియు నిరాధారణకు గురైన ప్రతి ఒక్కరికి సేవ చేస్తున్నామని అన్నారు తమ సంస్థ మనుగడ కోసం ఎంతోమంది కి పే బ్యాక్ టు ద సొసైటీ అనే కాన్సెప్ట్ తో పిల్లల విద్య వైద్యము మరియు ఇతర అవసరాల కోసం సహాయ సహకార అందిస్తున్నటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా అంబేద్కర్ జయంతి సందర్భంగా హృదయపూర్వక నమస్సులు కృతజ్ఞతలు ధన్యవాదములు తెలియజేస్తున్నామని వారి సేవలు ఎప్పటికీ ఇలాగే మాకు ఉండాలని అన్నారు.పట్నం గిరిజన్ మాల్ కృష్ణ చరణ్ మరియు తదితర వ్యక్తులు మాట్లాడుతూ బాబాసాహెబ్ సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థిని విద్యార్థుల యొక్క ప్రసంగాలు మరియు అంబేద్కర్ గురించి పాడిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. వక్తల ప్రసంగాలతో పిల్లల ఆటపాటలతోవందన సమర్పణతో కార్యక్రమం జయప్రదంగా ముగిసింది.

# నిందితుల అరెస్ట్

కర్నూలు(విజయ సారథి):గత నెల13 వ తేదీ నగరంలోని డి మార్ట్ వెనకాల టీడీపీ ఆఫీస్ మీద దాడి చేసి అందులో ఉన్న శేఖర్ గౌడ్ అనే వ్యక్తిని ఇంకా కొంతమందిని వేట కొడవళ్ళు, కత్తులతో చంపడానికి ప్రయత్నించిన నలుగురు వ్యక్తులను మంగళవారం కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో అరెస్టు చేశారు.గత13తేదీ జరిగిన ఈ సంఘటనకు సంబంధించి అదే రోజు రాత్రి శేఖర్ గౌడ్ తండ్రి భూషణ్ గౌడ్ వయస్సు 32 సం,బృందావన్ నగర్ కర్నూలు అను అతని పిర్యాదు మేరకు కర్నూల్ 4 వ పట్టణ పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 127/2025 గా కేసు నమోదు చేయడం జరిగినది. కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపి ముద్దాయిలను ఈ దినం అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి కత్తులను వేట కొడవల్లను స్వాధీనం చేసుకొని కోర్టు లో హాజరు పెట్టడం జరిగినది.ముద్దాయిల వివరాలు:ఎ1 భూపని ప్రభాకర్ నాయుడు, తండ్రి వెంకట నాయుడు, వయస్సు 33 సం,కర్నూలు,ఎ2 కాశి అలియాస్ కాశి బాబు తండ్రి నాగేశ్వర్ రావు వయస్సు 29 సం,కర్నూలు,ఎ3 రహంతుల్లా తండ్రి ఫిరోజ్వయస్సు 29 సం,ఎ4 పటన్ సలాం ఖాన్వయస్సు 29సం,వీరందరూ వైసిపికి చెందిన వారు.నలుగురిని అరెస్టు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో కర్నూల్ డి.ఎస్.పి బాబు ప్రసాద్ , కర్నూల్ ఫోర్త్ టౌన్ సిఐ మధుసూదన్ గౌడ్, ఎస్ఐ చంద్ర శేఖర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com